

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 2 నవంబర్ 2025 | 16 పేజీలు




## ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే

# లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ కోర్టు భవనానికి వర్చువల్‌గా శంకుస్థాపన

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ములుగు జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10 + 2 కోర్ట్ భవనానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరుడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం,వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకి ఉందని వారు తెలిపారు. రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు.



## వర్షాల వల్ల నష్టాలపై శాఖల వారీగా సమీక్ష

16లో

- రైతులకు భరోసా ఇవ్వాలి
- క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- శాఖల వారీగా నివేదికలు సమర్పించాలి
- మరమ్మతులకు అంచనాలు రూపొందించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ

అకాల వర్షాలవల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల జరిగిన నష్టాలమీద శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యల గురించి శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమీక్ష నిర్వహించారు.

## అంటు వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ సత్య శారద

16లో




### తగ్గని నిత్యావసరాలు, మందుల ధరలు

### తనిఖీలు చేపట్టని అధికారులు

2లో

## కానరాని జీఎస్‌టీ

# కొత్త రేట్లు..

పరకాల ప్రభాత వార్త : జీఎస్టీ సంస్కరణలు చేపట్టి ప్రభుత్వం అనేక వస్తు, సేవలపై పన్నుల భారాన్ని తగ్గించింది. ముఖ్యంగా సామాన్యుల జీవితాలపై పన్నుల భారం తగ్గించే ప్రయత్నం చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు చాలా వరకు దిగివచ్చాయి. అయితే అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దుకాణాల్లో కొత్త జీఎస్టీ ప్రకారం వస్తువుల ధరలను తగ్గించకుం డానే విక్రయాలు సాగిస్తున్నారు. ఈ సమస్యను చాలామంది ఎదుర్కొంటున్నారు. జీఎస్టీ 2.0 తగ్గింపు ప్రస్తుతం తారకమంత్రంగా మారింది. ఊరూవాడా భజాభజంత్రీలు పెట్టి ప్రచారం చేస్తున్నారు. గొప్పమార్పు అంటూ కేంద్ర ప్రభుత్వం ఊదరకొడుతోంది. మందులపై భారీ ప్రభావం అంటూ ప్రచారం. కానీ ఇప్పటి వరకు ఔషధాల ధరలు ఏమాత్రం తగ్గలేదు. ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

# పంట నష్ట అంచనాలేవి.?

### కొట్టుకుపోయిన ధాన్యం మాటేంటి

### మొలకెత్తిన ధాన్యం కొంటారా, కొనరా

### వరి చేనులో నిలిచిన వర్షపు నీరు

### నష్టపోయిన పొలాలను పరిశీలించని వ్యవసాయాధికారులు

### రైతులకు అందుబాటులో లేని వైనం

**కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:** మొంథా తుపాన్ రైతులను నిండా ముంచింది. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో ఆరుగాలం శ్రమించిన పంటను నీళ్లపాలు చేసింది. పంట చేతికొచ్చే దశలో తుఫాన్ రూపంలో తన్నుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో వరదలో ఆరబోసుకున్న ధాన్యమంతా తడిసి ముద్దచేసింది. కొంత ధాన్యంను వరదలో కొట్టు కు పోయింది.ఇంకా కోయని పంటలన్నీ నేలరాల్చి,పత్తి పంటకు సైతం అపార నష్టం తెచ్చిపెట్టింది. తుఫాన్ వచ్చి ఇంత నష్టం తెచ్చిన తుఫాన్ బాధిత రైతులను భరోసా ఇచ్చేందుకు, నష్టపోయిన పంటలను అంచనా వేసేందుకు వ్యవసాయాధికారులు పత్తా లేకుండా పోయారు. కండ్లముందే దెబ్బతిన్న పంటలు, తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీటిధార ఆగడం లేదు. ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. కోనరావుపేట మండలంలో ప్రధానంగా వరి పంట పై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తుంటారు. నిమ్మపల్లి, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, కనగర్తి, కోనరావుపేట, ఎగ్లాస్ పూర్, శివంగాలపల్లి, మల్కాపేట, ధర్మారం, సుద్దాల లో వరి పంట సాగు అధికంగా ఉంటుంది. ఈ సీజన్ లో మండలంలో 17 వేల హెకటార్లు సాగు చేయగా, జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ ఖరీఫ్ లో దిగుబడి అంచనా 4.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందనే అంచనా అధికారులు వేశారు.ఇప్పటికి 234 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా 96 కొనుగోలు కేంద్రాల్లో 8718 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేపట్టారు. ఎన్నో కష్టాలకు ఓర్చి పండించుకున్న ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు ఉండగా 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక వేశారు. ఇందులో ఐకేపీ ద్వారా 150 కేంద్రాలు, సింగల్ విండోల ద్వారా 14 కేంద్రాలు. డీసీఎంఎస్ ద్వారా ఒకటి, మెప్మా, ద్వారా 7 కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయించి బుధవారం వరకు జిల్లాలో 234 కేంద్రాలు ప్రారంభించారు. ఇందులో ఐకేపీ ద్వారా 151 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 72 కేంద్రాలు, డీసీఎంఎస్ ద్వారా ఒకటి, మెప్మా ద్వారా 7 కేంద్రాలు ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటివరకు 96 కేంద్రాల ద్వారా 1718 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. జిల్లా వ్యాప్తంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం ఆరబోసుకొని ఎప్పుడు కాంట వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో వరి కోతలు నిలిచిపోగా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసుకున్న దాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సాగులో 2.34 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు అందులో ప్రధానంగా వరి 1.84 ఎకరాలు, పత్తి 46385 ఎకరాల్లో సాగు చేశారు. తుఫాన్ ప్రభావంతో వరి, పత్తి పంట దెబ్బతినడంతో ఈసారి కూడా దిగుబడి తగ్గి పూర్తి గా నష్ట పోయారు. రెండు రోజులుగా కేంద్రాల్లో తడిసిన ధాన్యం అరబెట్టు కోవడం, కొట్టు కు పోయిన ధాన్యం కోసం దిగాలు చెందుతున్నారు. ఈ అకాల వర్షానికి నష్ట పోయిన రైతు లకు ప్రభుత్వం పరంగా వచ్చే పరిహారం అందించడం లో ముఖ్య భూమిక పోషించాల్సిన వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా పంట నష్టాలను అంచనా వేసి, బాధిత రైతులను ఆదుకోవాలని వ్యవసాయ అధికారులను కోరుతున్నారు.

# ఆహార కల్తీ లీలలు

### ఫుడ్ సేఫ్టీ అధికారి నిద్రలోనే!.. ప్రజల ప్రాణాలు గాలికొదిలిన సిబ్బంది.. సిరిసిల్లలో కల్తీ రాజ్యం - ఎక్కడ తనిఖీలు?

**సిరిసిల్ల, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆహార కల్తీ ఆందోళనకర స్థాయికి చేరింది. పాలు, కాఫీ పొడి, మసాలాలు, పప్పులు వంటి నిత్యవసర సరుకులు కల్తీ బారిన పడి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాణ్యత లేని పదార్థాలను మిళితం చేసి తక్కువ ధరకు విక్రయిస్తుండగా, వాటిని వినియోగిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఉన్నా తనిఖీల పేరుతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వ్యాపారులపై తనిఖీలు చేపట్టినప్పుడు కూడా వారిని ప్రోత్సహించే విధంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల ప్రాణాలను గాలికొదిలినట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయంలో ఉన్న ఫుడ్ సేఫ్టీ విభాగం కార్యాలయం జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఆఫీసు కేటాయించారు.కానీ ఎప్పటికప్పుడు తలుపులు మూసే ఉన్నట్టు ఉంటుంది.ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ప్రజలు అధికారులు లేకపోవడంతో వెనుతిరిగి రావలసి వస్తుంది.ఫోన్ చేసినా 'ఫీల్డ్‌లో ఉన్నాం' అనే సమాధానం మాత్రమే వస్తుంది.ప్రతిరోజు మార్కెట్లలో కల్తీ ఆహార పదార్థాలు బహిరంగంగా అమ్ముడవుతున్నా, ఇప్పటివరకు పెద్దగా తనిఖీ లు నిర్వహించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి వ్యాపార ప్రయోజనాలకే మోకరిల్లుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు కళ్లెదురుగా జరుగుతున్న కల్తీ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక కల్తీ లీలలు ఇలాగే కొనసాగుతాయా అనేది చూడాలి.



# కానరాని జీఎస్‌టీ కొత్త రేట్లు..

### తగ్గని నిత్యావసరాలు, మందుల ధరలు

### తనిఖీలు చేపట్టని అధికారులు

**పరకాల ప్రభాత వార్త :** జీఎస్టీ సంస్కరణలు చేపట్టి ప్రభుత్వం అనేక వస్తు, సేవలపై పన్నుల భారాన్ని తగ్గించింది. ముఖ్యంగా సామాన్యుల జీవితాలపై పన్నుల భారం తగ్గించే ప్రయత్నం చేసింది. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు చాలా వరకు దిగివచ్చాయి. అయితే అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి.దుకాణాల్లో కొత్త జీఎస్టీ ప్రకారం వస్తువుల ధరలను తగ్గించకుండానే విక్రయాలు సాగిస్తున్నారు. ఈ సమస్యను చాలామంది ఎదుర్కొంటున్నారు.జీఎస్టీ 2.0 తగ్గింపు ప్రస్తుతం తారకమంత్రంగా మారింది. ఊరూవాడా భజాభజంత్రీలు పెట్టి ప్రచారం చేస్తున్నారు. గొప్పమార్పు అంటూ కేంద్ర ప్రభుత్వం ఊదరకొడుతోంది. మందులపై భారీ ప్రభావం అంటూ ప్రచారం. కానీ ఇప్పటి వరకు ఔషధాల ధరలు ఏమాత్రం తగ్గలేదు. ఔషధ నియంత్రణ, పరిపాలన శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

### సెప్టెంబర్ 22 నుంచి తగ్గింపుకు శ్రీకారం...

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0లో భాగంగా సెప్టెంబరు 22 నుంచే ధరల తగ్గింపు అమలులోకి వచ్చింది. అందులో భాగంగా కొన్ని మందులపై జీఎస్టీ పది శాతం, మరికొన్ని మందులపై ఐదు శాతం తగ్గింది. దసరాకు పలు కార్ల కంపెనీలు, ద్విచక్ర వాహనాల కంపెనీలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కంపెనీలు అధికమొత్తంలో విక్రయాలు చేసినట్లు సమాచారం. కానీ ఔషధాల ధరలు మాత్రం ఏమాత్రం తగ్గలేదు.

### ఆస్పత్రుల దుకాణాల్లో మరీ దారుణం....

ఆస్పత్రుల్లో సొంతంగా మందుల షాపులు ఏర్పాటు చేసుకున్న వారు మాత్రం నయాపైసా కూడా రాయితీ ఇవ్వరు. జీ ఎస్టీ తగ్గింపు రోజుల్లోనైనా ఏమైనా మార్పు తీసుకొచ్చే అవకాశాలు డ్రగ్ ఇన్ స్పెక్టర్లు తలుచుకుంటే చేయవచ్చు. కానీ తనిఖీలు చేసిన దాఖలాలు లేవు.

### రూ. లక్షల్లో ఔషధాల విక్రయాలు....

పరకాల పట్టణంలో సుమారు 60 కి పైగా మెడికల్ షాపులు ఉన్నాయి. ప్రతిరోజు రూ. లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. ప్రతినెలా డ్రగ్ ఇన్ స్పెక్టర్లు తనిఖీలు చేసినట్లు రికార్డుల్లో రాసుకుంటున్నారు తప్ప, షాపులకు వెళ్లి తనిఖీలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా యూనియన్ నాయకుల ద్వారా యూనియన్ కార్యాలయం ద్వారా నెలవారి మామూళ్లు తెప్పించుకుంటూ వారు ఒకే చెప్పిన షాపులకు అనుమతులు మంజూరు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

### ఔషధాలపై తగ్గింపు ఇలా....

జీఎస్టీ తగ్గింపుల్లో భాగంగా నిత్యం వినియోగించే 99 శాతం ఔషధాలపై ఎమ్మార్పీ కంటే 6.25 శాతం తగ్గింపు రేటుతో మందులు విక్రయించాల్సి ఉంది. రోజువారి వినియోగించే బీపీ, షుగర్, జ్వరం మాత్రలు, నొప్పుల మాత్రలు, దగ్గుమందులు ఉన్నాయి. ఇవే కాకుండా క్యాన్సర్ కు వినియోగించే 33 రకాల మందులపై 11 శాతం జీఎస్టీ తగ్గింపు అమలులోకి వచ్చింది. గతంలో 12 శాతం ఉండే జీఎస్టీని జీరో చేశారు. ఇతర ఔషధాలపై 12 శాతం జీఎస్టీ ఉంటే, అది ఐదుశాతానికి వచ్చింది.

### పాత స్టాక్ పేరుతో....

సాధారణంగా మార్కెట్లో ఉన్న వస్తువులు ధరలు పెరిగాయంటూ వార్తా కథనాలు వెలువడగానే తక్షణమే వ్యాపారులు పాత వస్తువులపై ఉన్న ఎమ్మార్పీ స్టిక్కర్లకు పెరిగిన ధరల స్టిక్కర్లు అంటించి పాత వస్తువులకు కొత్త రేట్లతో అమ్మకాలు చేసి లాభాలు గడిస్తుంటారు. అదే వస్తువులకు రేట్లు తగ్గాయంటే పాత స్టాకు నిల్వ ఉన్నంత వరకు తగ్గించిన రేట్ల ప్రకారం కాకుండా పాత ఎమ్మార్పీ ప్రకారం అమ్మకాలు చేస్తూ ఆ విధంగా కూడా లాభాలు గడిస్తూనే ఉంటారు. జీఎస్టీ 2.0లో భాగంగా ప్రతిరోజు వినియోగంలో ఉండే ఔషధాల ధరలు తగ్గించాల్సిన మందుల షాపుల నిర్వాహకులు పాత ఎమ్మార్పీతోనే వినియోగదారులకు అమ్ముతున్నారు.

## ప్రతి పౌరుడికి

# న్యాయం అందిచడమే లక్ష్యం


### తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్

### కోర్టు భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ములుగు జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10 + 2 కోర్ట్ భవనానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరుడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం,వనరుల లభ్యత న్యాయ వ్యవస్థకే ఉందని వారు తెలిపారు.రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారుగట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి.సూర్య చంద్ర కళ అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్‌లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనంది చదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు, కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు.చారిత్రక నేపథ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు.జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్.పి శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ. కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి .రాంసింగ్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్ భూపాలపల్లిలో..

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10+2 కోర్ట్ భవనానికి శనివారం వర్చువల్‌గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరుడి ప్రాథమిక హక్కుల పరిరక్షణ ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్థకు ఉందని వారు తెలిపారు. అంతకుముందు 6 ఇన్ క్లయిన్ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హైకోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్, జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్‌లు హైకోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ...జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందించదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపథ్యం వున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ..కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వనం వీడి జనంలోకి వచ్చిన దంపతులకు ప్రేమతో ఘన స్వాగతం

**ధర్మసాగర్ నవంబర్ 1 ( ప్రభాతవార్త):**

వనం వీడి జనంలోకి ఇటీవల వచ్చిన మాజీ మావోయిస్టు దంపతులు శనివారం తమ స్వగ్రామమైన తాటికాయలకు చేరుకున్నారు. ఊరి ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు అలియాస్ పున్నం చందర్ 1990 సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న సమయంలో చంద్రన్న దళ మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితుడై జానపద గాయకుడిగా తన ఉద్యమ ప్రస్థానం గద్దర్ సంజీవయ్య దగ్గర శిక్షణ పొంది జననాట్య మండలి లో పనిచేసి1993లో దల సభ్యుడిగా1999 లో దళ కమాండర్ గా 2001 దండకారణ్యంలో సి.ఎన్.ఎం( చైతన్య నాట్య మంచ్) చీఫ్ గా కల్చరల్ ఫ్రంట్ పార్టీ వ్యవహారాలు ప్రజా సంఘాలతో కలిసి పని



చేశాడు. కమాండర్ గా 2015లో స్టేట్ కమిటీ మెంబర్ గా తదుపరి 2025 వరకు స్టేట్ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడిగా పనిచేసి ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన జాయిన్ ఇన్ మెయిన్ స్ట్రీమ్ అనే పిలుపుమేరకు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఇంటలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్ ఎస్ ఐ బి చీఫ్ సుమతి రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో 2025 సంవత్సరం అక్టోబర్ 10 వ తేదీన జనజీవనసవంత్రిలోకి అడిగిడినారు. 35 సంవత్సరాలు అజ్ఞాతవాసంలోకి వెళ్లి తిరిగి జనంలోకి వచ్చిన వెంకటరాజు ఆయన సతీమణి తోడిమ్ గంగ లను తమ స్వగ్రామమైన తాటకాయల గ్రామస్తులు శనివారం ప్రేమతో హక్కున చేర్చుకున్నారు. తాటికాయల మాజీ సర్పంచ్ పెసరు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ ఆహ్వాన సన్మాన కార్యక్రమంలో వారికి ఘనంగా స్వాగతం పలికి పూలదండలతో శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వెళ్లబుచ్చుతూ తమ గ్రామ బిడ్డలను హత్తుకున్నారు. చిన్నతనంలో జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట రాజు గంగ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధిలో ప్రజల అభివృద్ధిలో మా పాత్ర భవిష్యత్తులో తప్పక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల గ్రామ ప్రజలు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లు కూలీల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఐనవోలు, ప్రభాతవార్త



ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి ఐనవోలు గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన కందిక అనిల్ ఇల్లు పూర్తిగా కూలిపో యింది. కాగా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయ కులు, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబాన్ని పరమర్శించి నోధైర్యం కల్పించారు. అనం తరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, మాజీ సర్పంచులు ఉస్మాన్ ఆలీ, పల్లకొండ సురేష్, కంజర్ల రమేష్, మాజీ ఎంపీటీసీ కద్దురి రాజు, కో ఆప్షన్ మెంబెర్ గుం షావాలి, ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు, దేవేందర్, సొసైటీ డైరెక్టర్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, తీగల లక్ష్మణ్, మా మిండ్ల సంపత్, తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, గడ్డం రఘువంశీ, చింత అశోక్, బరిగేల ఈసాక్, మోలుగురి బాబు, జన్ను రాజు, అశోక్, రాజేంద్ర ప్రసాద్, రాజిరెడ్డి, లిం గారెడ్డి, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చింతకే ప్రజా పాలన జీర్ణించుకోలేని బిఆర్ఎస్

ఐనవోలు, ప్రభాతకవార్త



ప్రజల చెంతకే ప్రజా పాలన కొనసాగిస్తుంటే బిఆర్ఎస్ నే తలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మం డల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగల భాస్కర్, నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన అనతి కాలం లోనే ప్రజలకు చేరువ అవుతూ ప్రజా పాలనను నేరుగా గ్రామ స్థాయికి తీసుకెళ్తూ ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని విమ ర్శించారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు అందుబాటులో అ ధికారుల ఉండేలా చేస్తుంద న్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అధికారులను, నేతను కలవడం కూడా కష్టతరంగా ఉండేదని ఎద్దేవా చేశారు. ప్రతి గ్రామంలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇం డ్లను మంజూరు చేసిందన్నారు. గత పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అటుకె క్కిందని విమర్శించారు. మా య మాటలతో ప్రజలను మ భ్య పెట్టారని అన్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డుల జారీ ఊసే ఎత్తలేదని ఎదురు చూసి న లబ్ధిదారులకు నిరాశే ఎదు రైందన్నారు. కాంగ్రెస్ కొత్త రేషన్ కార్డులు జారీ చేసి నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ చేసి వారి కళ్ళల్లో ఆ నందం చూస్తుందన్నారు. రైతులకు ఏకకా లంలో రుణమాఫీ చేసిన ఘన త కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం నోటిఫికేషన్లు జారీ చేసి యువతకు ఉద్యోగాలు ఇచ్చిం దన్నారు. కానీ పాలనలో పేపర్ లీకులు, వాయిదాలు, నిరుద్యో గుల నిరసనలు మాత్రమే అని గుర్తు చేశారు. ఈ సమావే శంలో నాయకులు ఎండి రహీంపాషా, అనుముల రవి, మాజీ సర్పంచ్ జన్ను కుమా రస్వామి, చింత బాబు, మోలు గురి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన పెండల

పరకాల నవంబర్ 1 (ప్రభాత వార్త)



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు ఈ వి వేణుగోపాల్, నామవరపు రాజేశ్వర్‌రావును పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండల భద్రయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవనాలకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను భద్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జడ్జి సి హెచ్ రమేష్ బాబు, నాగరాజు, దిలీప్ కుమార్ నాయక్, జిల్లా కలెక్టర్, అధికారులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్ కె. సుష్మా

పరకాల నవంబర్ 1 (ప్రభాత వార్త)



రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ ఒక ప్రకటనలో హెచ్చరించారు. పట్టణంలోని రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులకు చెత్త అందించాలని ప్రజలను కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ చెత్త వాహనాలు వచ్చినప్పుడు చెత్త వెయ్యాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల ప్రజలు తమ ఆరోగ్యాలు పాడై, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాలను పెద్ద రైత ప్రాంతంగా ప్రకటించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేసిన వారిపై మున్సిపాలిటీ అధికారులు పెనాల్టీ వేస్తారని ప్రజలకు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇంటింటికీ చెత్త బండి వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరే చేసి ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్త వేయరాదని, తప్పకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా పరకాల మున్సిపాలిటీని తీర్చిదిద్దేలాగా ప్రజ లు, అధికారులు భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు.

## ఎన్ఆర్ఐ కిరణ్మయ్ దాతృత్వం

### నేరడ పాఠశాలకు లక్ష రూపాయల వితరణ

చింతకాని ప్రభాతవార్త



తన పుట్టిన రోజు సందర్భంగా ఎన్ఆర్ఐ కీస కిరణమై మండల పరిధిలో నేరడ ప్రభుత్వ పాఠశాలకు లక్షరూపాయలను అందించి మంచి మనస్సు చాటుకున్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు ఆర్థిక సహాయం తో పాటు వృద్ధులకు అనాధాశ్రమాలు, చదువుకునే విద్యార్థులకు గ్రంథాలయాలు, విద్యార్థులకు యూనిఫా మ్స స్పోర్ట్స్ డ్రెస్సులు పాఠశాలకు మోలిక వసతులైన ఐరన్ బల్లాలు తదితర నిత్యవసర వస్తువులు మోలిక సదుపాయాలు కల్పిస్తూ బసటాగ నిలుస్తూ ఉంటారు. అంతేకాకుండా ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం లేని నిరుద్యోగ యువతకు ఆమెకు ఉన్నటువంటి సాఫ్ట్వేర్ కంపెనీలో హైదరాబాద్ అమెరికా లాంటి టెక్నికల్ ఐఎన్సి కంపెనీలో ఉద్యోగాలు ఇచ్చి యువతని ఆదుకుంటుందన్నారు. కిరణ్మయ్ మంచి మనస్సుకు గ్రామస్తులు అభినందిస్తున్నారు. వీరిది ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇనగాల

పరకాల నవంబర్ 1 (ప్రభాత వార్త )

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణా రావుతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మార్నింగ్ వాక్ ప్రచారం లో పాల్గొన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రభుత్వ పథకాలకు మద్దతు ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పథకంతో పాటు వివిధ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేయడం జరిగిందని, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు హస్తం గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని విశ్వసిస్తున్నఅన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నామని, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తున్నాన్నారు. తనకు కేటాయించిన డివిజన్లలో ఇంటింటికి తిరిగి పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నట్లు చెప్పారు.



# కాటారం వార్త

## పిఆర్సీని అమలు చేసి సమస్యలన్నింటినీ పరిష్కరించాలి

**-ఎస్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి రాంబాబు**

**-జిల్లా అధ్యక్షునిగా ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్**

భూపాలపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ భూపాలపల్లి యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్టీయు టిఎస్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు భీమనాథుని రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య ఎన్నికల పరిశీలకులుగా, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి



వేమునూరి రాంబాబు ఎన్నికల అధికారిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ..వెంటనే పిఆర్సి ని అమలు చేయాలని ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని ప్రభుత్వం సానుకూలంగా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మాట్లాడుతూ..ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ మినహాయింపు కోసం ప్రయత్నం చేస్తున్నామని త్వరలో సానుకూల స్పందన వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా ఎస్టీయు టిఎస్ అధ్యక్షుడిగా కుర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.రమేష్ నాయక్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ఆర్ గణేష్ అసోసియేట్ అధ్యక్షుడిగా రంగారావు, ఉపాధ్యక్షులుగా నీలిమా రెడ్డి, శిరీషలు ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నిక కాబడిన జయశంకర్ జిల్లా కార్యవర్గానికి రాష్ట్ర సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, నవంబర్ 1, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఒలవు సాయికృష్ణ-సౌమ్య వివాహ విందు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సదవలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఒలవు శంకరయ్య, సింగారం మాజీ సర్పంచ్ మొక్క నరసయ్య, మాజీ వార్డు సభ్యులు నంది సుధాకర్ రెడ్డి ఎన్నం నరేష్, నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, నూకల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, కొండగొర్ల అశోక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2లక్షల 50వేల ఎల్ఓసీ అందజేత

**-పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు**

**-అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్‌బాబు భరోసా**

కాటారం, నవంబర్ 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ. పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కాటారం మండలంలోని శంకరాంపల్లి(గంట్లకుంట) గ్రామానికి చెందిన బానోత్ సమ్మక్కకి రూ. 2,50,000ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించినట్లు ప్రకటించారు. బానోత్ సమ్మక్క వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,50,000/-ల ఎల్ఓసీ మంజూరు చేపించి ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సమ్మక్క కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ చైర్మన్

మల్హర్‌రావు, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన వాల రమ-కిషన్ రావు దంపతుల కుమార్తె ప్రవళిక సుగ్యన్‌ల వివాహం మంథనిలో ఘనంగా జరగగా వివాహానికి పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, పెద్దతుండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ల రవీందర్, సీనియర్ నాయకులు సుధాకర్ రావు, వెంకటస్వామి, అడువాల మహేష్, అడువాల శ్రీను, రమణారెడ్డి, మధుకర్, శివ, ప్రశాంత్, శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం చదువుకు అడ్డు కాకూడదు

**-వైద్య విద్యార్థికి బానోత్ రాజ్‌కుమార్ ఆర్థిక సాయం**

మల్హర్‌రావు, నవంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని నాచారం గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ పాషా కుమార్తె షక్ అస్మా తపస్సు 2025 విద్యా సంవత్సరాన నీట్ కౌన్సిలింగ్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. పేద విద్యార్థి చదువుకు ఖర్చుల నిమిత్తం అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ సైనికులు బానోత్ రాజ్‌కుమార్(ఢిల్లీ రాజు) తనవంతుగా రూ. 5వేల ఆర్థిక సహాయం అందించి విద్యార్థినిని అభినందించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు కసాని శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు కాసర్ల రాజయ్య, తోట్ల సమ్మయ్యచ లావుడ్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్‌లో భూపాలపల్లి డిపో టూర్స్ అండ్ ప్యాకేజెస్

భూపాలపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



భూపాలపల్లి ఆర్టీసీ డిపో పరిధిలో నవంబర్ మాసంలో టూర్స్ అండ్ ప్యాకేజెస్ వివరాలను మేనేజర్ ఇందు వివరించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుండి యాత్రికుల సౌకర్యార్థం కోసం ప్రత్యేక టూర్స్ మరియు ప్యాకేజీలను నవంబర్ నెలకు ప్రకటించారు. భక్తి, పర్యాటక ప్రదేశాలను కవర్ చేస్తూ, సౌకర్యవంతమైన బస్సులతో ఈ యాత్రలు నిర్వహించబడ నున్నాయి. టూర్ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి..

పంచారామాలు ప్యాకేజీ టూర్-2 రోజులు, 1300 కిలోమీటర్లు, తేదీలు: 04-11-2025 రాత్రి 8:00నుండి 05-11-2025 రాత్రి 8:00వరకు, బస్సు రకం: సూపర్ లగ్జరీ, టికెట్ ధర: 2500, అన్నవరం ప్యాకేజీ టూర్-3 రోజులు, 1180 కిలోమీటర్లు, తేదీలు: 12 -11-2025 రాత్రి 9:00 గంటలకు నుండి 14-11-2025 ఉదయం 4:00వరకు, బస్సు రకం: సూపర్ లగ్జరీ, టికెట్ ధర: 2300, అరుణాచలమ్ ప్యాకేజీ టూర్-5 రోజులు, 1950 కిలోమీటర్లు, తేదీలు: 18-11-2025 రాత్రి 8:00 నుండి 22-11-2025 మధ్యాహ్నం 12:00వరకు, బస్సు రకం: సూపర్ లగ్జరీ, టికెట్ ధర: 5300, విజాగ్ ప్యాకేజీ టూర్-3 రోజులు, 1350 కిలోమీటర్లు, తేదీలు: 25-11-2025 రాత్రి 7:00 నుండి 27-11-2025 ఉదయం 7:00వరకు, బస్సు రకం: ఎక్స్‌ప్రెస్, టికెట్ ధర: 2000ఈ యాత్రలకు భక్తులు, పర్యాటకులు ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు భూపాలపల్లి డిపో సెల్ నెం 9701967519, 9959226707 సంప్రదించవచ్చునని తెలిపారు.

## బాల్య వివాహరహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారిణీ మల్లీశ్వరి**

**-ఈనెల నుండి డిసెంబర్ 1 వరకు అవగాహన కార్యక్రమం**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బాల బాలికలకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ అధికారి గారి ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి డిసెంబరు ఒకటి వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలను జరపాలని డిడబ్ల్యూఓ మల్లేశ్వరి తెలిపారు. బాల బాలికలకు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, వంటి కార్యక్రమాల పైన నెల రోజులు జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో అవగాహన కార్యక్రమాలను పాఠశాల కళాశాలలో నిర్వహించాలని ఆ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సఖి, మహిళా సాధికారికత కేంద్రం విభాగాలు కలిసి నిర్వహించాలని డిడబ్ల్యూఓ తెలియజేయడం జరిగిందన్నారు. బాల్య వివాహరహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో అనూష, గాయత్రి, కళావతి, మమత, తిరుపతి, సోషల్ కుమార్, ప్రవీను, రామ్ చరణ్, సాయిరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

బయ్యారం, నవంబర్1, ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పంటలన్ని నీటమునిగాయని వంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలో నీట మునిగిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే సంబంధిత వ్యవసాయ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. అదేవిధంగా మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి బతుకమ్మ మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం మనోధైర్యాన్ని అందించారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్, సత్యనారాయణ, మురళి, లక్ష్మణ్‌నాయక్, వెంకన్న, భద్రయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనకు తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

నల్లబెల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త



సుప్రీంకోర్టు జస్టిస్ సీజేఐ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు దళితుల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయడానికి నల్లబెల్లి మండల ఎంఆర్‌పిస్ అధ్యక్షులు పరికి రత్నం మాదిగ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో చలో హైదరాబాద్ అంటూ నల్లబెల్లి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పరికి కోర్నెల్ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు నాగెల్లి అనిల్ మాదిగ, నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు పరికి పవన్ మాదిగ, మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు, నాయకులు నాగెల్లి ప్రకాష్, పరికి నవీన్, కనుకం నవీన్, పొడేటి కిషోర్, మనుగొండ సూర్య పవన్, పరికి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నారాయణరెడ్డి

చెన్నారావుపేట, నవంబర్ 1, ప్రభాతవార్త



చెన్నారావుపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కంది నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న రమేష్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు నాయకులు అంతా గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎలాంటి విభేదాలున్న పక్కనపెట్టి సమిష్టిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నబోయిన రమేష్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, తాళ్ల పెల్లి నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, చేవ్వ వెంకన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, కందిక ప్రవీణ్ కుమార్, బండి పద్మ, మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ, కుమార స్వామి, రాము, సునీల్, చేరాలు, ఎల్లాగౌడ్, విజయ్, రవి, జపాల్ రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవవార్త



మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన కందూరి లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబానికి నాచినపల్లి హైస్కూల్ 1989–90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు చేయి చేయి కలిపి స్నేహితుడి కుమార్తెకు 50వేల రూపాయలు ఫిక్స్‌డు డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ మీరు అధైర్య పడవద్దని మీకు అండగా ఉంటామన్నారు. కూచన ప్రకాష్, భాస్కర్, బండారి రాజ్‌కుమార్, మురళి, శ్రీనివాస్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవవార్త



విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిఎస్ పాఠశాల రికార్డులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనలో అనుసరించాల్సిన పద్ధతులను బోధన పరికరాలను టిఎల్ఎం ఉపయోగిస్తూ బోధించాలని వివరించారు. ప్రతి రోజు ఉపాధ్యాయుడు డైరి వ్రాయాలన్నారు. పాఠ్యప్రణాళిక ప్రకారం బోధించాలన్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగిన సందేహాలను నివృతి చేసుకునేటట్లుగా స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, జీహెచ్ఎం వెంకటరామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అక్రమంగా నిలువ ఉంచిన

## టేకు కలప స్వాధీనం

**అటవీశాఖ అధికారుల చర్యలతో**

**కలప మాఫియాకు వణుకు**

**రెండు రోజుల పెట్రోలింగ్ ఫలితం**

**27 టేకు దుంగల స్వాధీనం**

వెంకటాపురం ప్రభాత వార్త,



అడవిలో అక్రమంగా టేకు చెట్లను నరికి దుంగలుగా మార్చి అక్రమంగా నిలువ ఉంచిన కలపను గడిచిన రెండు రోజులుగా పెద్ద ఎత్తున అటవీశాఖ అధికారులు స్వాధీనం స్వాధీనం చేసుకుంటున్నారు. గురువారం వెంకటాపురం రేంజ్ అటవీ సిబ్బంది, బేస్ క్యాంప్ సహాయకులు తెలంగాణ, చత్తీస్గడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించి ఆలుబాక, ఎదిర సెక్షన్లకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో అక్రమంగా 10 టేకు దుంగల డంపు గుర్తించి స్వాధీనం చేసుకున్న ఘటన మరవక ముందే శుక్రవారం మరో టేకు దుంగల డంపును గుర్తించి స్వాధీనం చేసుకున్న ఘటన స్థానికంగా అక్రమ కలప రవాణాకు పాల్పడుతున్న కలప మాఫియా ముఠాకి అటవీశాఖ అధికారుల చర్యలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. శుక్రవారం ఆలుబాక సెక్షన్ పరిధి కొత్తగుంపు బీట్ కు ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో సుమారు 4 లక్షల రూపాయల విలువ గల 17 టేకు దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో స్వాధీనం చేసుకున్న కలపను వెంకటాపురం అటవీశాఖ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్ కు తరలించారు. శనివారం కూడా అంతర్ రాష్ట్ర జిల్లా సరిహద్దులలో అటవీశాఖ అధికారులు పెద్ద ఎత్తున పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. తదుపరి చర్యలు ఏమిటన్నది ఎఫ్డిఓ వెంకటాపురం వారి సూచనల ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు.



## చలో ఉస్మానియా యూనివర్సిటీని జయప్రదం చెయ్యండి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1335మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరికీ యూజీసీ ఏడో వేతన ఒప్పందం ప్రకారం బేసిక్ ప్లస్ డి.ఎ ప్లస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3 ఇంక్రిమెంట్ ఇవ్వాలని చెప్పి నవంబర్ 4వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే ర్యాలీని జయప్రదం చేయాలని, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ చలో ఉస్మానియా యూనివర్సిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేస్తామన్నారు కానీ ఇప్పటివరకు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయలేదు కాబట్టి తక్షణమే ఉద్యోగ భద్రతతో పాటు యూజీసీ 7వ వేతనం ప్రకారం బేసిక్ ప్లస్ డిఎ ప్లస్ హెచ్ఆర్ఏ ప్లస్ 3 ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ చందులాల్, డాక్టర్ సాయి చరణ్ , డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్, నవంబర్1, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపలిటి పరిధిలోని కాలనీల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారానాయక్, టూటౌన్ ఏరియా కార్యదర్శి సమ్మెట రాజమౌళిలు డిమాండ్ చేశారు. శనివారం రావుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులతో పాటు శివారు కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ డ్రైనేజీలు కొట్టుకపోయాయన్నారు. తక్షణమే ప్రభుత్వం వరద నష్టాన్ని అంచనా వేసి బాధితులకు నష్టపరిహారం అందించాలన్నారు. శాఖ కార్యదర్శులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో పురోగతిపై సమీక్ష

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో సర్వే మార్కింగ్ గ్రౌండింగ్ పురోగతిలో ముందుకు సాగాలని, ప్రధాని ఆవాస్‌యోజన పథకం ద్వారా మంజూరైన సర్వే వివరాలను 100శాతం పూర్తిచేసి ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం చేయడానికి కృషిచేయాలన్నారు. మొంథా తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన వర్షానికి నష్టాన్ని అంచనా వేసి అన్ని విభాగాల మండలస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలను పంపాలని క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా అడ్డుకట్ట

పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్.

పట్టుబడిన 26 పశువులు గోశాలకు తరలింపు.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** గుట్టు చప్పుడు కాకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా ఆగడాలను ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు చాకచక్యంగా అడ్డుకట్ట వేస్తున్నారు.అక్టోబర్ 26 న మల్లంపల్లి,నర్సంపేట క్రాస్ రోడ్ వద్ద TS 24 T9203 నెంబర్ గల బొలెరో వాహనంలో 12 ఎద్దుల అక్రమ రవాణాకి పోలీసులు అడ్డుకట్ట వేసిన విషయం పాఠకులకు తెలిసింది. ఈ ఘటన మరువక ముందే శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో జంగాలపల్లి క్రాస్ రోడ్లో పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో గిబి 28 గి0096 నెంబర్ గల బొలెరో వాహనంలో మొత్తం 8 పశువులు (03 ఎద్దులు 05 ఆవులు) బంధించి ఉన్నాయి. వాహన తనిఖీలాలో భాగంగానే ఉదయం 5 గంటల సమయంలో TG28T2846 నెంబర్ గల బొలెరో వెహికల్ లో మొత్తం 07పశువులు (04 ఎద్దులు 03 ఆవులు) బంధించి ఉన్నాయి. 6 గంటల సమయం లో TS 25 T 1753 అనే డీసీఎం వాహనంలో 11 పశువులను(02ఎద్దులు, 09 ఆవులు) అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టుబడింది. పై మూడు వాహనాలలో మొత్తం 26 పశువులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించారు. ఈ ఘటనలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కి చెందిన రెండు బొలెరో వాహనాల యజమాని,డ్రైవర్ దాసరి ప్రకాష్,ఖానాపూర్ మండలం,ఐనేపల్లి వాసి పశువుల యజమాని గుగులోత్ బాలాజీ,బట్టుపల్లి గ్రామం, కరకగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసి డ్రైవర్ శివరాత్రి సతీష్, డీసీఎం యజమాని ఎస్ డి జహంగీర్,డ్రైవర్ ఎస్ డి సలీం పై అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న ఘటనపై కేసు నమోదు అయింది. పశులను గోశాలకు తరలించారు.ఈ వాహన తనిఖీలలో ములుగు ఎస్ హెచ్ ఓ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్సై చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అక్రమంగా తరలిస్తున్న జిట్రేగు కలప పట్టివేత

పట్టుబడిన కలప విలువ సుమారు నాలుగు లక్షలు.

నిందితులపై కేసు నమోదు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జంగాలపల్లి క్రాస్ వద్ద శనివారం ఉదయం వాహనాలు తనిఖీలు చేపట్టగా ఉదయం 8:30 నిమిషాల ప్రాంతంలో తి803 8433 అనే బొలెరో వాహనం రాగా ఆ వాహనాన్ని తనిఖీ చేద్దామని పోలీస్ లు ఆపిన ఆ వాహన డ్రైవర్ ఆగకుండా అతివేగంగా నడుపుతూ ఆపకుండా వెళ్తుండగా అనుమానం వచ్చి దానిని ఆపి తనిఖీ చేయగా అందులో ఎటువంటి పర్మిషన్ లేకుండా 4 లక్షలు విలువ చేసే 31 జిట్రేగి కలప దుంగలు అక్రమ రవాణా చేస్తుండంతో వెంటనే పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.ఈ అక్రమ రవాణా చేస్తున్న నిందితుల వివరాలు తడబోయిన ప్రశాంత్ (32)నర్సంపేట,సోప్పురి (28) నర్సంపేటగా పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు.

# శిశు విక్రయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై కఠిన చర్యలు తప్పవు

అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్ సి ఓ లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** శనివారం ఆమె తన చాంబర్లు సంక్షేమ అధికారులు ఆర్ సి ఓ లతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఆడ బిడ్డను కాపాడుకోవడంలో భాగంగా జిల్లాలో శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల పై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్ సి ఓ లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లాలో ఎక్కడ శిశు విక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు, హాస్టల్ విద్యార్థులపై లైంగిక దాడులు వంటివి జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా శిశు విజరయాలు జరిగితే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. జిల్లాలో ఇటీవల శిశు విక్రయాలు, బాల్య విద్యార్థులపై లైంగిక దాడులు, బాల్యవివాహాలు, తదితర సంఘటనల నేపథ్యంలోశనివారం ఆమె తన చాంబర్లో సంక్షేమ అధికారులు, ఆర్సి ఓలతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి చెందిన సమాజంలో ఇంకా శిశు విక్రయాలు, బాలికలపై లైంగిక దాడుల వంటివి జరగడం సిగ్గుచేటని అన్నారు. అన్ని శాఖలు ఈ విషయం పై సి డి పి ఓ లు మరింత అప్రమత్తంగా ఉండి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. దేవరకొండ, నేరేడు గొమ్ము ,చందంపేట, పెద్దవూర, అడవి దేవులపల్లి వంటి మండలాలలో శిశువిక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు వంటివి జరగకుండా అవగాహన కల్పించాలని, ఇందుకు విశయాలపై క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, బిడ్డలను కన్న ఏ తల్లి దండ్రులు శిశువులను అమ్మడం ,దత్తత ఇవ్వడం వంటివి చేయకుండా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టాలు కఠినంగా ఉంటాయన్న విషయం మర్చిపోవద్దని తెలిపారు. సిడిపిఓలు వారి పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లల కోసం ప్రత్యేకించి బేటి బచావో, బేటి పడావో వంటి కార్యక్రమాలు ఉన్నాయని తెలియజేయాలని ,అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్ మేనే జ్మెంట్ కమిటీలలో ఈ విషయాలపై విస్తృత చర్చ నిర్వహించాలన్నారు. జిల్లాలోని దేవరకొండ, పెద్దవూర, తదితర ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగు తున్నాయని, ఈ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అంతేకాక వాల్ పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, చిన్న చిన్న వీడియోల ద్వారా సమాజంలోని అందరికీ చైతన్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేవారం సి డి పి ఓ లు, సూపర్వైజర్లతో ఈ విషయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలలో అన్ని పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూళ్లను తిరిగి ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి, గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉప వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ రికార్డులు, భూ భారతి, భూ వివాదాల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదులను వారానికి ఒకసారి సమీక్షి ంచాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు.మొంథా తుఫాను సందర్భంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె అభినందించారు. అదనపు కలెక్టర్. జే శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహశీల్దార్లు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నవంబర్ I ప్రభాత వార్త తిప్పర్తి** తిరిగి వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. శనివారం ఆమె తిప్పర్తి మండలం, చిన్న సూరారం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కుప్పలను పరిశీలించారు.ధాన్యం కేంద్రాల నిర్వాహకులు ,రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, సరైన తేమ శాతం వస్తే నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువ రోజులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని చెప్పారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై ఎస్ఎఫ్ఐ భిక్షాటన

**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని పట్టణంలో భిక్షాటన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి ప్రజా పాలనంటూనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. విద్యార్థులుఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్ ,మెమోలు ఇవ్వడానికే ఫీజు కడితేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ విద్యార్థులను నిబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విపరీతమైన వర్షాలతో పంటలు చేతికి రాక ఒకపక్క రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే పుండు మీద కారం చల్లినట్టు ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు నవంబర్ 3 నుంచి కళాశాలలో నిరవధికంగా బంద్ చేస్తామంటూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని దీనివల్ల పేద మధ్యతరగతి చదువుల పైన భారంపడే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యావస్థను నిర్వీర్యం చేస్తూ కనీసం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల పై జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలకు విద్యార్థిలో సిద్ధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శీనీ, నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ సైఫ్, మారుపాక కిరణ్,నవదీప్..., ఆడిల్ చైతు వెంకట్, చరణ్, వరుణ్, సాయి ..వెంకట్,అఖిల్ మహేష్ ..శివ,కార్తీక్ సంపత్ ,తదితరులు పాల్గొన్నారు

## నూతన వదు వరులను ఆశీర్వధించిన యువనేత కుంజా కుసుమంజలి, సూర్య

మంగపేట నవంబర్1, ప్రభాత వార్త.



ఇంచర్ల గ్రామం లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ములుగు వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ కుమారుడు వేదాంత్ చారి వివాహానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువ నాయకుడు కుంజా సూర్య, కుసుమంజలి కుటుంబ సామెతంగా హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో.జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జంపయ్య, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అన్వేష్, పాల్గొన్నారు.

## అద్భుతమైన కట్టడం రామప్ప దేవాలయం

హైకోర్టు జడ్జిలు వేణుగోపాల్ రాజేశ్వరరావు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** అద్భుతమైన అపురూప కట్టడం రామప్ప దేవాలయం అని హైకోర్టు జడ్జిలు ఇవి వేణుగోపాల్ నామవరపు రాజేశ్వరరావులు అన్నారు శనివారం మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప శైవ క్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా దేవాలయ పూజారులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు దేవాలయం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ విశిష్టతను వివరించారు జడ్జిలు మాట్లాడుతూ రామప్ప దేవాలయంలో అద్భుతమైన శిల్పసంపద ఉందని శిల్ప సౌందర్యం కళాకృతులు ఆకట్టుకున్నాయని వివరించారు దేవదాయ శాఖ ఈవో జడ్జీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ములుగు భూపాలపల్లి జడ్జిలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు ఎటుర్నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, సిఐలు సురేష్ శంకర్ ఎస్సై చల్ల రాజు, ఈవో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, పురావస్తు, దేవదాయ, టూరిజం, శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు కోసం సర్వే

ప్రభాత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చెరుకూరు, చింతూరు, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీలలో నూతన విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ఏఈ అర్షద్ అహ్మద్ సమక్షంలో శనివారం సర్వే నిర్వహించారు. ఏక్కడైయితే ప్రజలు విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారో వారికి విద్యుత్తులై ఏర్పాటు చేయడం కోసం భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నిధుల నుండి మంజూరు చేయడం జరుగుతుందని విక్రాంత్ తెలిపారు. ఈ ఐదు గ్రామ పంచాయతీలలో సర్వే నిర్వహించి విద్యుత్ సమస్య పరిష్కారం కోసం ఆయన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాజవలి,నల్లగాసి రమేష్ యాదవ్, కురసం కృష్ణమూర్తి,కోరం పగిడయ్య,గొబ్బూరి రఘుపతి, తుమ్మ ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు



## ప్రేమ్ సాగర్ మరణం తీరని లోటు


ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య..

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి లతా సాగర్ భర్త ప్రేమ్ సాగర్ మరణం తీరని లోటు అని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు ప్రేమ్ సాగర్ శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించగా మండలంలోని నల్లగుంట గ్రామంలో భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళు లర్పించారు. ప్రేమ్ సాగర్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, నల్లగుంట మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సతీష్ గౌడ్ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 1:



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరి రామయ్య కుమార్తె నిహారిక !!తాండవ కృష్ణ వివాహ మహోత్సవ కార్యక్రమం శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో జరగగా ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా మాజీ జెడ్పి చైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాసరెడ్డి, ఈసం రామ్మూర్తి, బి ఆర్ ఎస్ వి నాయకులు కొమరం సిద్ధు, ఆలం సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ముగింపు కార్యక్రమం

విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 1:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం లో తేదీ: 27.10.2025 నుండి 01.11.2025 వరకు వారం రోజుల మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక మాట్లాడుతూ విద్యార్థులు వారం రోజుల్లో శిక్షణ కార్య క్రమంలో వివిధ రకాల నైపుణ్యాలు నేర్చుకోవడం జరిగిందని అన్నారు ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి ఎస్.కె అంజు మెహతాబ్ బీకాం తృతీయ సంవత్సరం, రెండవ బహుమతి ఎన్ పూజిత ఎంపీసీ ద్వితీయ సంవత్సరం మరియు తృతీయ బహుమతి ఎన్ సాయిబాబు బీకాం తృతీయ సంవత్సరం లకు బహుమతులు ప్రధానం చేశారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్ జి.అమూల్య మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణా తరగతులలో భాగంగా చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కనీస్ ఫాతిమ, హెచ్. రమేష్, మెంబర్స్ జీవవేణి, భారతి మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## గంజాయి పట్టివేత.. నిందితుడి అరెస్ట్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



వెంకటాపూర్ తాళ్లపాడు సెంటర్లో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి దొరికినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాళ్లపాడు సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎండి ఫర్వేజ్ ఖాన్ అనుమానాస్పదంగా తచ్చాడడంతో క్షుణ్ణంగా తనిఖీ చేయగా అతని వద్ద రెండు కిలోల 166 గ్రాముల గంజాయి దొరికిందని దానిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పర్వేజ్ ఖాన్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వివరించారు

## దేశాన్ని, దేశ సైనిక బలగాలను సీఎం అవమానించడం సిగ్గుచేటు.!

బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి దేశాన్ని, దేశ సైనిక బల గాలను అవమానించినట్లు మాట్లా డడం సిగ్గుచేటని బిజెపి పట్టణ అధ్యక్షులు రమేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మెట్ పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద దహనం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ దేశంపై దేశ సైనిక బలగాలపై అహంకార మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ నేత కేసిఆర్ ను గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టి ఫార్మ్ హౌస్ కు పరిమితం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే అహంకార ధోరణితో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి నీ కూడా... ప్రజలు కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడతారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కుడుకల రఘు, సుంకేట విజయ్, తోకల సత్యనారాయణ, జంగుల అనిల్ గౌడ్, బొడ్ల నాగేష్, కలిగోట శ్రీకాంత్, గోపనవేణి రమేష్ యాదవ్, మర్రి నందకిషోర్, రాజయ్య, శ్రీనివాస్, భాస్కర్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

-- వొడితల ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. కమలాపూర్ మండలం జూజునూర్ పల్లె గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి సహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భూ లక్ష్మి, మహలక్ష్మి బొడ్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.




# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

**జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**

*నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో



మెరుగైనవి అని అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

# వరంగల్ I డిపోలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం



*నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఆర్టీసీలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ 1 డిపోలో ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ అధ్యక్షతన ఆర్టీసీ కార్మికులకు విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముఖ్యంగా విజిలెన్స్ సిబ్బంది ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయగా ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ ప్రతిజ్ఞ చేయించారు. 1) మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి నిజాయితీ మరియు నిబద్ధత కలిగి సంస్కృతిని పెంపొందిస్తాము. 2) మేము ఎటువంటి లంచాలు ఇవ్వము, లేదా స్వీకరించము. 3) మేము పారదర్శకత బాధ్యత మరియు న్యాయ సమానత ఆధారంగా మంచి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటాము. 4) వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు, మరియు అనుసరణ విధానాలను పాటిస్తాము. 5) మేము మా సిబ్బంది కోసం నైతిక నియమాన్ని స్వీకరిస్తాము. 6) మా ఉద్యోగులకు వారి విధులతో సంబంధమైన చట్టాలు, నియమాలు మొదలైన వాటిపట్ల అవగాహన కల్పిస్తాము. 7) మేము ఫిర్యాదుల పరిష్కారం మరియు విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏర్పాటు చేస్తాము, తద్వారా వారి ఫిర్యాదులు మరియు మోసపూరిత చర్యలను నివేదించగలుగుతారు. 8) మేము భాగస్వాములము, మరియు సమాజం యొక్క హక్కులు ప్రయోజనాలను రక్షి స్తాము. 9) నా జీవితంలోని అన్ని రంగాల్లో నీతిని, మరియు చట్ట పరమైన విధానాలను అనుసరిస్తాను. 10) లంచం ఇవ్వను, లంచం స్వీకరించను. 11) అన్ని పనులను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తాను. 12) ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తాను. 13) నా వ్యక్తిగత ప్రవర్తనలో నిజాయితీ మరియు నిబద్ధతతో ఇతరులకు ఆదర్శంగా ఉంటాను. 14 ) ఏదైనా అవినీతి ఘటన తెలిసినప్పుడు దానిని సంబంధిత అధికార సంస్థకు నివేదిస్తాను. పై విధంగా వరంగల్ 1 డిపోలో డిపో మేనేజర్ పుప్పాల అర్పిత విజిలెన్స్ సిబ్బందికి ఆర్టీసీ సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఎఫ్ సమద్, ట్రాఫిక్ సూపర్వైజర్ కొండి రవీందర్, సెక్యూరిటీ హెడ్ నిస్టేబుల్ ఎస్.ఎన్.రావు, మెకానికల్ సూపర్వైజర్లు, కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, డిఎం ఆఫీస్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట నష్టాలను అంచనా వేసి రైతులను ఆదుకోవాలి

*హసన్ పర్తి, నవంబర్ 1, ప్రభాతవార్త.*

మోంతం తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలను సంబంధిత అధికారుల బృందం చే త్వరగా అంచనా వేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం హసన్ పర్తి మండల శాఖ ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒక ఎకరానికి 80,000 నష్టపరిహారము చెల్లించాలని రాములు ప్రభుత్వానికి సూచించారు. హసన్ పర్తి సర్వేలో భాగంగా మండలంలోని పెంబర్తి గ్రామము లో పత్తి, మొక్కజొన్న, వరి పంటలను రైతులు పెద్ద ఎత్తున కోల్పోయారని వారిని ఆర్థికంగా ఆదుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియచేశారు. మండల వ్యాప్తంగా చాలా గ్రామాల్లో పంటల నష్టం జరిగిందని, స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా తక్షణసాయంగా నష్టపోయిన ప్రతి రైతుకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సిపిఎం మండల పార్టీ సభ్యులైన వేలు రజిత, జోరిక మొగిలి, తాళ్లపల్లి జయ, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులు ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు

*నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:మానవ జీవితంలో అత్యంత శుభమైన ఘట్టం అయిన వివాహ బంధంలో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు ఆత్మీయుల వివాహ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ధర్మపత్ని నాయిని నీలిమారెడ్డి లు మూడుముళ్ల బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన నవ దంపతులకు ఎమ్మెల్యే దంపతులు నిండు మనసుతో ఆశీర్వదిస్తూ, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షి స్తు దీవించారు. ఈ వేడుకల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వరరావు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# స్వర్ణ జ్యోతి మండల సమైక్య లో టాస్ ఉల్లాస్ శిక్షణ

*ధర్మసాగర్ నవంబర్ 1 (ప్రభాతవార్త):*

శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్వర్ణ జ్యోతి మండల సమైక్యలో టాస్ ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో పదవ తరగతి చదవని వారికి ఓపెన్ 10 తరగతి ఇంటర్ చదవని వారికి ఓపెన్ ఇంటర్ లో జాయిన్ చేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి డిపిఎం పద్మప్రియ ఐ బి డి పి ఎం దయాకర్ ఏ పి ఎం దేవానందం ఎం ఎస్ ప్రెసిడెంట్ పవిత్ర ఎం ఎస్ కోశాధికారి అరుణ టాస్ సి ఆర్ పి లు కవిత రమ ఐ బి సి ఆర్ పి లు సౌందర్య శారద సి సి లు కవిత దానయ్య సంపదయ్య శ్రీనివాస్ అన్ని గ్రామ సంఘాల్లోని వివో ఏ లు వివో ఓబీలు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

*హసన్ పర్తి, నవంబరు 1, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ కేయూ పోలీసులకు చాలెంజ్ విసిరిన సిండే అరుణ్ కుమార్(25) అనే దొంగను శనివారం కేయూ పోలీసులు పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ తెలిపాడు. డిగ్రీ పూర్తయిన వెంటనే ఇంటికి వెళ్లి సంవత్సర కాలం పాటు ఇంటి వద్దనే ఉన్న అరుణ్ కుమార్ ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం మళ్లీ 2023లో హనుమకొండకు చేరుకున్నాడు. ప్రిపరేషన్ సమయంలోనే బెట్టింగులకు అలవాటై అప్పులు చేశాడు. అప్పులను తీర్చుటకు దొంగగా మారి పగలంతా తాళాలు వేసి ఉన్న ఇల్లను పరిశీలించి రాత్రి సమయంలో దొంగతనాలు చేసేవాడు. ముఖ్యంగా గోపాలపురం, భీమారం ప్రాంతాలలో చోరీలకు పాల్పడేవాడు. ఇతడు సుమారు పది కేసుల్లో 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి ఆభరణాలు, 56, 400 రూపాయలను దొంగిలించినట్లు ఒప్పుకొని మొత్తంగా సుమారు 6 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను నగదును స్వాధీనపర్చుకున్నట్లు సిఐ తెలిపాడు. ఈ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై పి శ్రీకాంత్, కే నవీన్ కుమార్, క్రైమ్ సిబ్బంది రాజశేఖర్, జితేందర్, అహ్మద్ పాషా లకు సహకరించిన సిసిఎస్ వరంగల్ సిబ్బంది టీ మధు బి చందులను ప్రత్యేకంగా అభినందించాడు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం.

**!ఓపిక సహనమే ఉద్యోగికి పేరు తెచ్చిపెడుతుందిపదవీ విరమణ చేసిన ఎంపిడిఓ ఆంజనేయులు కు వీడ్కోలు**

*పరకాల నవంబర్ 1 (ప్రభాత వార్త*




)ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో పదవీ విరమణ చేసిన ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు కు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదన్నారు. జీవితాంతం పేదలకు సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరి 38 ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ఉద్యోగ బాధ్యతలను నీతి నిజాయితీతో పాటు ఓపిక సహనానికి మారుపేరుగా ఎంపీడీఓ ఆంజనేయులు సేవలు అభినందించదగినవని ఎమ్మెల్యే కొనియాడారు. ఎంపీడీవో వృత్తి అనేది ఎంతో గొప్పదన్నారు. మంచికి మారుపేరుగా సౌమ్యుడిగా మండలంలో చిరకాలంగా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఏనాడు రాజకీయ ఒత్తిళ్లకు గురి కాలేదని కార్యాలయానికి పేదవాడు వచ్చినా సంపన్నులు వచ్చినా అందరినీ ఒకేలా చూసేవారన్నారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో పెద్ది మంచివాడిగా పేరు సంపాదించుకొని నేడు పదవి విరమణ చేయడం అందరికీ బాధాకరంగానే ఉన్నప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని పేర్కొన్నారు. పెద్ది ఆంజనేయులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రైమరీ విద్యార్థుల అవగాహన పర్యటన

*ఐనవోలు,(ప్రభాతవార్త,*

ఫైండర్ పాఠశాల ప్రీప్రైమరీ వి ద్యార్థులు శనివారం సమా జంలో ముఖ్యమైన సేవలపై అవగాహన కలిగించడానికి ఒక విద్యా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూప ర్ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్ లను సందర్శించారు. సూపర్ మార్కెట్లో విద్యార్థులు నిత్యావసర వస్తువులు ఎలా కొనుగోలు చేస్తారు, బిల్లింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాలను నేర్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు ప్రజలకు ఎలా సేవలు అందిస్తారో తెలుసుకున్నారు. బ్యాంకులో డబ్బును ఎలా ఆదా చేస్తారు, దాన్ని ఎలా భద్రపరుస్తారు అనే విషయాలను గమనించారు. చివరగా పెట్రోల్ బంక్లో వాహనాలకు ఇంధనం ఎలా నింపుతారు, దాని ప్రాధాన్యత గురించి అవగాహన పొందారు. ఈ పర్యటన విద్యార్థుల్లో సామాజిక అవగాహనను పెంపొందించి, పాఠశాల పాఠ్యాంశాలను నిజజీవిత అనుభవాలతో అనుసంధానించేలా చేయడంలో సహాయపడింది అని ప్రిన్సిపాల్ సుభానోద్దీన్ వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కవిత, హైమావతి, నాగశ్రీ మరియు లక్షి ్మ లు ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు

వరంగల్ వార్త

# వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం

## వరద ప్రభావిత ప్రాంతాల్లో వేగవంతంగా శానిటేషన్ పనులు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి



**వరంగల్ సిటీ నవంబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం అందించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. శనివారం ఎస్.సి కాలనీ, బాబీ ఫంక్షన్ హాల్ ప్రాంతం రఘునాథ కాలనీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం నగరంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసా కల్పించారని, వరద వెళ్లిపోయిన అనంతరం కాలనీ లలో గృహాల్లో బురదతో పాటు చెత్త చెదారం వర్షం వల్ల నీళ్ళలో కొట్టుకు వచ్చిన వస్తువులు, క్రిమి కీటకాలు తొలగించుటకు అధికారులు అవసరం మేరకు యంత్రాలు సిబ్బందిని వినియోగించి యుద్ధ ప్రతిపాదికన పారిశ్యుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావంతో దెబ్బతిన అంతర్గత రోడ్లు డ్రైన్ లకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని ఎస్ ఈ ని ఆదేశించారు. వరద ప్రభావానికి గురైన భాధితులకు కూలిపోయిన ఇండ్లకు15 వేలు నష్టపరిహారం అందించేందుకు డివిజన్ లలో ముంపుకు గురైన గృహాల సమగ్ర సమాచారాన్ని తహసీల్దారులు వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో సంయుక్తంగా పరిశీలించి నమోదు చేసి నష్టాన్ని అంచనా వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం.హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ రవి కుమార్, ఆర్ఓ శ్రీనివాస్ డిఈ రాగి శ్రీకాంత్ ఆర్.ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

## బంగారం వెండి నగదు స్వాధీనం కెయుసి ఇన్స్పెక్టర్ ఎస్. రవి



**వరంగల్ క్రైం నవంబర్ 1 ప్రభాతవార్త**

ఇంటికి తాళం వేసిన ఇళ్ళను గుర్తించి రాత్రి పూట తాళాలు పగల గొట్టి దొంగత నాలకు పాల్పడుతున్న దొంగ ను కెయుసి పోలీసులు అరెస్టు చేశారు. నింది తుని నుండి 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి ఆభరణాలు 56,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. శనివారం పాత్రికేయుల సమావేశంలో ఇన్స్పెక్టర్ ఎస్. రవి వివరాలు వెల్లడిస్తూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన సెండే అరుణ్ కుమార్(25) బిఎస్సీ పూర్తి చేసాడు. సంవత్సరం ఇంటి వద్దనే ఖాళీగా ఉండి 2024 సంవత్సరం లో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవడానికి హనుమకొండకు వచ్చి కొద్ది రోజులు రూం కిరాయి ఉండేవాడు. చదివే క్రమంలో బెట్టింగ్ లకు బానిసై అప్పులు చేసి అవి ఎలా తీర్చాలో తెలియక దొంగతనాలు చెయ్యడం ప్రారంబించాడు. గోపాల్ పూర్, భీమారం ఏరియాలలో ఇంటికి తాళం వేసిన ఇళ్ళను గుర్తించి రాత్రి పూట తాళాలు పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు నగదు దొంగతనాలు చేసేవాడు. ఎవ్వరైనా ఇళ్ళకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్ళేటప్పుడు పక్క ఇళ్ళ వారికి లోకల్ పోలిసు వారికి తెలుపాలని సూచించారు. ఇంటి ఆవరణలో కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించి నారు. ఎస్సై పి.శ్రీకాంత్, కె.నవీన్ కుమార్, క్రైమ్ సిబ్బంది అహ్మద్ పాషా, రాజ శేఖర్, జితేందర్ సిసిఎస్ వరంగల్ సిబ్బంది టి.మధు, బి.చందు పాల్గొన్నారు.

# వరంగల్ మహానగరాన్ని వరద ముంపు నుండి కాపాడండి

## - లేఖద్వారా సీఎంకు విజ్ఞప్తి చేసిన ప్రజావేదిక



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :**

తరచూ వరద ముంపుకి గురవుతున్న వరంగల్ మహానగరాన్ని వరద ముంపు నుండి కాపాడాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సీఎంకి లేఖ విడుదల చేసిన సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ శేషు మాట్లాడుతూ 2021 తరువాత ఇప్పటికీ నాలుగు పర్యాయాలు వరంగల్ మహానగరం వరద ముంపకి గురై ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా పేద ప్రజలు ఇళ్లు కోల్పోవడం, ఆస్తి నష్టం కూడా జరుగుతుంది కాబట్టి వరదలు వచ్చిన తరువాత చర్యలు చేపట్టే బదులు వరద ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. 2021 వరదల సందర్భంగా వరంగల్ నగరాన్ని సందర్శించిన నాటి పురపాలక శాఖ మంత్రి ఆక్రమణల తొలగింపుకి కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగించి మూడు నెలలలో పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేరలేదు ఆక్రమణలు తొలగించలేదు. ఆరు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వరంగల్ లో అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం 4170కోట్ల రూపాయలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంకా నిర్మాణం కోసం ఎలాంటి ప్రయత్నాలు ప్రారంభం కాలేదు. అధికారుల అశ్రద్ధ నిర్లక్ష్యం పట్టింపులేని ధోరణి వలన డిజాస్టర్ మేనేజ్మెంట్ వైఫల్యంతో వరంగల్ నగరం తరచూ వరదముంపుకి గురవుతుందని, ఇప్పటికైనా వరదముంపుకి గురి కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తుఫాన్ వలన దెబ్బతిన్న రహదారులను పునర్ నిర్మించాలి అలాగే మొంత తుఫాన్ వలన ఇళ్లు కోల్పోయిన వారికి ఆస్తి నష్టం జరిగిన వారికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధారబోయిన సతీష్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, యశ్వంత్ యాదవ్, నరేందర్, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన ఆర్గనైజర్ల నుండి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**గీసుకొండ నవంబర్ 1 ప్రభాతవార్త.**



గీసుకొండ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు సమాచారం మేరకు మొక్కజొన్న విత్తనాలు, "మేల్ !! ఫిమేల్ "వరి విత్తనాల అనుమతి లేని ఆర్గనైజర్ల పేరుతో కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో రైతులకు విత్తనాలు అమ్మడానికి హైబ్రిడ్ విత్తన ఉత్పత్తి పేరుతో రిజిస్ట్రేషన్ కు డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. వ్యవసాయ శాఖ స్పష్టంగా తెలియజేస్తుంది. హైబ్రిడ్, " మేల్ !! ఫిమేల్" విత్తనాలు సాధారణ రైతు సాగు కోసం కావు. ఇవి సీడ్ తయారు చేసే కంపెనీలు ఉపయోగించే లైన్లు మాత్రమే. రైతులకు వీటి విక్రయము సీడ్స్ ఆక్ట్ 1966 ప్రకారం నేరం. లైసెన్సు లేని వ్యక్తుల నుండి విత్తనాలు కొనరాదు. విత్తనాలు కొనే ముందు దాని ప్యాకెట్ పై సీడ్ లైసెన్స్ నెంబరు,సర్టిఫికెట్ నంబరు, ప్యాకింగ్ తేది,టెస్టింగ్ తేదీ, కంపెనీ పేరు తప్పనిసరిగా పరిశీలించాలి. తప్పుడు లేబుల్ లేదా నకిలీ విత్తనాలు విక్రయించడం చట్టవిరుద్ధం. 1966 ప్రకారం 6 నెలల జైలు లేదా ఐదు వేలు జరిమానా లేదా రెండు విధించవచ్చు. కంపెనీలు లేదా ఆర్గనైజర్లు రైతులతో నేరుగా ఒప్పందాలు చేయకూడదు. కంపెనీ అధికారి మాత్రమే అగ్రిమెంట్ చేయాలి. రైతులు అనుమానాస్పద వ్యక్తులు, సంస్థలు గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే సమీప వ్యవసాయ కార్యాలయము లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి. రైతులారా! మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది. కాబట్టి లైసెన్సు ఉన్న డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనండి.

# ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు

## ఎబివిపి వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరెపల్లి సుజిత్

**వరంగల్ సిటీ అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ప్రభుత్వ విద్యార్థులకు పెట్టే బిక్ష కాదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విభాగం అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని హనుమకొండ బస్టాండ్ లో బిక్షాటన చేసారు. ఈ సందర్భంగా వరంగల్ విభాగ్ కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడు. ముఖ్యమంత్రి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను మాటలతో మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగరం కార్యదర్శి కార్తీక్, గణేష్, వాసు, నవీన్ , త్రినిష్, అభిలాష్, కార్తీక్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు




# వట్టి కోట అల్వార్ స్వామి జయంతి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 1 ప్రభాతవార్త :**

కేయూ తెలుగు విభాగంలో శ్రీ వట్టికోట అలవర్స్వామి జయంతి కార్యక్రమానికి తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ మామిడి లింగయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగయ్య మాట్లాడుతూ వట్టికోట అలవర స్వామి వట్టి కోట కాదు గట్టి కోట అని, రచయితల్లో ప్రజల మనిషి, ప్రజల మనుషుల్లో రచయిత కొట్టుకోట అల్వార్ స్వామి వీరు ప్రజల మనిషి నవల తెలంగాణ ప్రాంతానికి వన్నె తీసుకొచ్చిందని తెలిపారు. పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రరాజు మాట్లాడుతూ వట్టికోట అల్వార్ స్వామి తెలంగాణ ప్రజల మనిషి అని అన్నారు. డాక్టర్ సదాశివ మాట్లాడారు. స్కాలర్లు, ఎంఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం జనగామ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలో ఎక్కడా కూడా ఒక్క చుక్క డ్రైనేజీ వాటర్, వర్షపు నీరు ఆగకుండా డ్రైనేజీల నిర్మాణం, వరద కాలువల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ముందుగా టోపోగ్రాఫీ ఆధారంగా డ్రైనేజీలు, వరద కాలువలు, సిసి రోడ్ల డిజైన్ చేయాలని సూచించారు.మొదటి ప్రాధాన్యతగా 18డివిజన్లలో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలన్నారు. రెండవ ప్రాధాన్యతలో వరద కాలువల నిర్మాణం, రోడ్డు వెడల్పు పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. మూడవ ప్రాధాన్యతలో బిల్డింగ్స్, పార్క్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు చేపట్టాలని సూచించారు. నెలరోజులలో మొత్తం 50కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని సూచించారు. పక్కాగా డ్రైనేజి అవుట్ లెట్‌లను గుర్తించి డ్రైనేజీలు, వరద కాలువల నిర్మాణం చేయాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో వెంకన్న, మున్సిపల్‌కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## రైతులు అధైర్య పడొద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



భారీ వర్షాప్రభావంతో పంటనష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శనివారం లింగాలఘనపూర్ మండలంలోని వనపర్తి గ్రామంలో ఇటీవల కురిసిన భారీవర్షాల వల్ల దెబ్బతిన్న పంటలని శనివారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



సందర్శించి పరిశీలించారు.దెబ్బతిన్న పత్తి, మిర్చి, వరి పంటలకు సంబంధించిన పూర్తి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పంట నష్టం నమోదును త్వరగా చేయాలనీ ఈసందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, రైతులు పాల్గొన్నారు.

## కోడూరు శివకుమార్ ఆధ్వర్యంలో కంటివైద్య శిబిరం

బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :



సామాజిక నేత కొన్నె గ్రామస్తుడు కోడూరి శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం కొన్నె గ్రామంలో కోడూరి శివకుమార్ నేతృత్వంలో వినాయక ఫౌండేషన్ వారిచే కొన్నే గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. అదేవిధంగా అవసరం ఉన్నావారికి కంటి అద్దాలు అందించారు.

## ప్రభుత్వ భూమి అక్రమ నిర్మాణం తొలగించాలి

బచ్చన్నపేట, నవంబరు 1 ప్రభాతవార్త :



ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం తొలగించాలని తహసీల్దారు రామానుజవారికి ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని కొడవటూరు గ్రామస్తుడు నీల రమేష్ శనివారం తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ కొడవటూరు గ్రామంలో ప్రభుత్వ భూమి చాలా వరకు అన్యాక్రాంతం జరిగిందని ఆరోపణలు చేశారు. అక్రమంగా ప్రభుత్వ భూమి కబ్జాచేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

## రోగుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**-ఇకనుండి ప్రభుత్వ ఆసుపత్రిలో సెల్‌ఫోన్ నిషేధం**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హెచ్చరించారు. ఇటీవల జరిగిన మార్చూరి ఘటనపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపరింటెండెంట్ సమయపాలన పాటించడం లేదని వైద్య సిబ్బందిలో కూడా సమయపాలన కొరవడిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సులు సైతం కాలక్షేపణ చేస్తూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పనిచేయిస్తున్నారని అలా చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఇప్పటి నుండి విధుల్లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి సెల్‌ఫోన్ ఉపయోగించరాదని, అత్యవసరం అయితే నార్మల్ ఫోన్స్ ఉపయోగించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక వైద్య,ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెడుతుంటే మరోవైపు ఇలా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు.బ్రతికున్న మనిషిని మార్చురికీ తరలించిన ఘటనలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై చర్యలకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఒ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్యులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధనకై ఈనెల 7వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్‌లో తమ మహా నిరసనను తెలియజేయడానికి టీఎస్‌జిఆర్‌ఇఎ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం జనగామ జిల్లాలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.మహేందర్‌రెడ్డి, పి.హరిబాబు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపైన నగదురహిత ఆరోగ్యసేవలు, పెండింగ్‌లో ఉన్న డిఆర్ పిఆర్సి అమలు చేయుట, 2024 తర్వాత పదవీవిరమణ పొందిన పెన్షనర్లకు బకాయాల చెల్లింపు, 398పనిచేసిన ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్ మంజూరు తదితర సమస్యలకోసం ఈనెల 7న హైదరాబాద్‌లో తెలిపే నిరసనకు అన్ని మండలాలతో సహా పెన్షనర్స్ అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.మహేందర్ రెడ్డి, పి.హరిబాబు తోపాటు మహబూబ్‌రెడ్డి, జగదీశ్వర చారి, తీగల సిద్ధిమల్లయ్య, అబ్దుల్ జబ్బార్, రియాజుల్లా, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, జ్ఞానేశ్వర్, విద్యాసాగర్, రామన్న, రాములు, నజీరుద్దీన్, రాజేందర్, బెలిదే కృష్ణమూర్తి, అప్జల్, అమోస్ సిద్దులు, వెంకట్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశ దీపోత్సవం

పరకాల నవంబర్ 1( ప్రభాత వార్త )

కార్తీక మాసం రెండవ శనివారం కావడంతో శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో మహిళలు దీపారాధన చేశారు. ఉదయం నుంచి కూడా భక్తులు వచ్చి భవాని కుంకుమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. భవాని కుంకుమేశ్వర స్వామిసాయంత్రం దీపారాధనలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయన్న నమ్మకంతో కుంకుమేశ్వర క్షేత్రానికి భక్తులు భారీగా వస్తారు. కాగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆ కాశ దీపోత్స వం చేశామని ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు ఆల య ఈవో, అర్చకులు కోమల్ల పల్లి సంపత్ కుమార్ శర్మ, తెలిపారు. గంజి వెంకట్ రెడ్డి, అడగాని జనార్దన్ రావు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలని జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపు**



నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

నాటి వసంత మేఘ గర్జన కాలం నుంచి నేటి వరకు భారత విప్లవోద్యమంలో అనేకమంది పీడిత తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. శనివారం నర్సంపేట పార్టీ కార్యాలయంలో కరపత్రాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి దోపిడి పాలకవర్గ పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా భౌల జాతి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం ఈ పార్టీలు పనిచేస్తున్నాయని ఈ దేశంలో నక్సలిసాన్ని 2026 మార్చి 31 నాటికి తుదముట్టిస్తామని నామరూపాలు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న మోడీ అమిత్షాలు ఎందుకు ప్రజల సమస్యలను పరిష్కారం చేయట్లేదు అని మధ్యభాగంలో లభ్యమవుతున్న కోట్లాది రూపాయల ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ప్రధానంగా ఆదాయం అంబానీలకు దోచిపెట్టడం జరుగుతుందని లక్షలాది రూపాయల లాభాలలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఎల్ఐసి ని ఇటీవల కాలంలో పాదానికి కట్టబెట్టడాన్ని ఏమనుకోవాలని అన్నారు కనుక ఈ సమాజంలో దోపిడీ పీడనాలు అణిచివేత దారిద్రం నిరుద్యోగం ఉన్నంతకాలం వర్గ ఉద్యమాలు ఉంటాయని అన్నారు విప్లవ ఉద్యమం తాత్కాలికంగా వెనుక పట్టు పట్టవచ్చు కానీ తిరిగి అది వెయ్యిరెట్ల బలంతో పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలన్ని నిర్మిస్తుందని ఇది చరిత్ర రుజువు చేసిందని అన్నారు కనుక అమరవీరుల ఆశయ సాధనకై జరిగే వర్గ ఉద్యమాలలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని ఈ దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా నిజమైనటువంటి పోరాటాలు నిర్వహించినప్పుడు మాత్రమే అమరుల ఆశయాల ఏర్పడుతుందని అందుకు కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పూలక్కా, అఖిలభారత రైతుకూలీ సంఘం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి




దుగ్గొండి, నవంబర్ 1, ప్రభాతవార్త

మొంథా తుఫాను బాధితులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం పంట క్షేత్రాలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ తుఫాన్ వల్ల తెలంగాణ రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టించి రైతు ఇంటిల్లిపాది తమ యొక్క వ్యవసాయం పైనే ఆధారపడి ఈ దేశానికి అన్నం పెట్టే రైతును దళారులు తమకు అందిన కాడికి దోచుకుంటున్నారని, కానీ ఈసారి మొంథా తుఫాను వల్ల తీవ్రమైన నష్టం జరిగింది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని బిసి రాజ్యాధికార సమితి డిమాండ్ చేస్తుందన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంటలను తీవ్రంగా నష్టపోయాయని సుమారు ఒక ఎకరానికి 30 వేల నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామ రైతు నాగెల్లి భాస్కర్ యొక్క మొక్కజొన్న పంట మూడు ఎకరాలన్నర తడిసి మొలకెత్తిందన్నారు. పంటను ఇంటికి చేర్చాలంటే కూలీలకు కూడా డబ్బులు సరిపోవడం లేదన్నారు. సుమారు లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి తీవ్రమైన మనోవేదనతో ఉన్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సర్వే పూర్తిస్థాయిలో నిర్వహించి పంట నష్టం, తుఫాను బాదితులకు, ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కు అశోక్ ముదిరాజ్, జిల్లా యూత్ కన్వీనర్, దుగ్గొండి మండల అధ్యక్షుడు కదారి రాజు యాదవ్, నాగెల్లి భాస్కర్, మేక నరసింహ, మేక రాజు, పోషాల కోటి, పోశాల రాజేందర్, పోసాల రాజేందర్, నల్లగొండ రమేష్, కూచన సాంబయ్య, బొంత ప్రవీణ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఏకో బజార్ కార్యక్రమం



నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. ముఖ్యఅతిథిగా కే.రీనా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హాజరుకాగా ఏకో క్లబ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎం రాంబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఒక పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మరియు తెలంగాణ పర్యావరణ అటవీ శాఖ సౌజన్యంతో క్యాంపస్ ఎకో బజార్ ప్రోగ్రామ్ అనేది కళాశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి నిర్వహించే ఒక ప్రత్యేకమైన కార్యక్రమం అని దీని ద్వారా పర్యావరణంపై అవగాహన, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అనుకూల ఉత్పత్తుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో ,అధ్యాపకులలో అవగాహన కల్పించారు. విద్యార్థుల యొక్క సృజనాత్మక, వ్యవస్థాపక నైపుణ్యాలను వెలికి తీయడంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన పర్యావరణ అనుకూల వస్తువులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ప్రదర్శించి స్టాల్స్ ద్వారా జనపనార మరియు కాటన్ సంచులు, మట్టి ప్రమిదలు, మరియు పునర్వినియోగపరచిన వస్తువులతో చేసిన అలంకరణ సామాగ్రి మరియు ఆరోగ్యకరమైన, సంప్రదాయ, ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాల ప్రదర్శన విద్యార్థుల ఆసక్తిని తెలియచేసిందిని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కేరీనా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్థానిక ఉత్పత్తుల వాడకం, విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయాని, పర్యావరణంతో సంబంధం ఉన్న అధికారినిగా కొత్త అనుభూతిని పొందానాని విద్యార్థుల యొక్క ప్రదర్శన చాలా బాగుందని ప్రశంసించారు. క్యాంపస్ ఎకో బజార్ జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం రాంబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతఅని విద్యార్థులలో పర్యావరణాలపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## పీడీఎస్‌యు కార్యవర్గ సభ్యుడిగా కొమ్ముక రవి



నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొమ్ముక రవి ఎన్నికయ్యారు. ఈనెల 28, 29,30 వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్న సందర్భంగా విద్యార్థి పోరాటాల ఉధృతం చేస్తూ సరైన ఉద్యమాల నిర్మిస్తానని పీడీఎస్‌యూ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సంఘాలు సక్రమంగా నడవడం కోసం పనిచేస్తున్నా

**-శాంతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు నీరజ**

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా సంఘాలను సక్రమంగా నడిపించడం కోసమే తాను అధ్యక్షురాలుగా పనిచేస్తున్నానని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ముస్కు నీరజ అన్నారు. సమాఖ్యలోని ఎస్‌కే.ఖాజాబి పదవీ వ్యామోహంతో ప్రభుత్వ పథకాలు తింటూ సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్‌గా 21 సంవత్సరాలుగా కొనసాగుతుందని అన్నారు. తనకు ఎలాంటి పదవీ వ్యామోహం లేదని సంఘాలలో ఎలాంటి అవినీతి జరగకుండా చూడాలనే బాధ్యతతో పనిచేస్తున్నానని అన్నారు. ఏడీఎంసి వహిదా తన తల్లి ఖాజాబి ఇద్దరు కలిసి సమాఖ్యలో ఉన్న గ్రూపులను అన్నింటిని నిర్వీర్యం చేస్తూ అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నారన్నారు. ఖాజాబీ సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్‌లో డబ్బులు దుర్వినీయోగం చేస్తుందని ఈసీ సభ్యులు అడిగితే వారిని దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఎస్ఎల్ఎఫ్‌లో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తుందన్నారు. తన కూతురు వహిద ఒక అధికారిగా ఉందని ఆమెను అడ్డం పెట్టుకొని గ్రూపులలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు సభ్యులు ఆరోపిస్తున్నప్పటికి ఇట్టి విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకుపోతున్నాని తప్ప తనకు ఎలాంటి వ్యామోహం లేదన్నారు. 21 సంవత్సరాల నుండి పదవి నుండి తొలగడం లేదన్నారు. ఇప్పటికైనా ఏడీఎంసీ వహీదా, ఖాజాబీ చేస్తున్న అక్రమాలపై పై అధికారులు స్పందించాలనని ఆమె కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఎస్‌బి ఎస్ఐ ఆత్మహత్య

నర్సంపేట, నవంబర్ 1, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులతో స్పెషల్ బ్రాంచి పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నర్సంపేటలో చోటుచేసుకుంది. ఎండి ఆసీఫ్(57) స్పెషల్ బ్రాంచి విభాగంలో ఖానాపురం చెన్నారావుపేట మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన పట్టంలోని వల్లబ్‌నగర్ ఏరియాలో నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలం నుంచి ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న ఆసీఫ్ జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంలో చేర్పించగా మృతిచెందారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జయశంకర్ వార్త

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమే

**ఈనెల 6, 8న డిపార్ట్మెంట్లు జిఎం కార్యాలయం ముందు నిరసనలు**

**కలగానే మిగిలిన కార్మికుల సొంతింటి కల**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**

స్ట్రక్చర్ మీటింగ్లో యాజమాన్యం అంగీకరించిన సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె కైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణిలో 2014 నుండి 2023 వరకు కార్మికుల సమస్యలపై స్ట్రక్చర్ మీటింగులు జరగలేదని, రాజకీయ జోక్యంతోనే కార్మికులకు




సంబంధించిన ప్రకటనలు చేసేవారని అన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం వివిధ స్థాయిలో స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించడం జరిగిందని అందులో కొన్ని యాజమాన్యం పరిష్కరించిన పూర్తిస్థాయిలో అమలు పరచడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి దానికి కమిటీ వేసి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. కోల్ ఇండియా మాదిరిగానే పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో మెడికల్ బోర్డు సమస్య తీవ్రంగా ఉందని 9 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 6న అన్ని డిపార్ట్మెంట్లలో మెమోరండాలు నిరసన, ధర్నా వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 8న జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. 8 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలవడం జరుగుతుందని సమస్యలను వారికి వివరించి పరిష్కరించకుంటే కార్మిక సంఘాలు ఐక్యంగా ఏర్పాటు చేసి సమ్మెకు పిలుపు నివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 6, 8న జరిగే ధర్నా, నిరస నలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజ్ కుమార్ కార్మికుల కు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి గురుజపల్లి సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమోళి, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ విశ్వాస్ రెడ్డి శనివారం చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఫీడర్ పై చెట్ల కొమ్మలు చేయుటకు మరియు లైన్ మరదలు చేస్తున్నందున రెడ్డి కాలనీ, బస్టాండ్, అంబేద్కర్ చౌక్, ఫారెస్ట్ ఆఫీస్, గణేష్ చౌక్, లక్ష్మీ మ్మ నగర్, హనుమాన్ నగర్, శాంతి నగర్ ప్రాంతాలలో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు ఆటంకం జరుగుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మృత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6వ గనిలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలకు తోటి ఉద్యోగులు విరాళాలు సేకరించి వారి కుటుంబాలకు అండగా నిలవడం కోసం అందజేశారు. ఏరియాలోని కేటీకే 6వ గనిలో ఎస్ డి ఎల్ ఆపరేటర్ దారా శ్రీనివాస్, మాన్ రైటింగ్ ఆపరేటర్ రావి లక్ష్మీ మ్మనారాయణ, అసిస్టెంట్ చైన్ మెన్ ఎన్ వెంకటేశ్వర్లు అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడం కోసం అధికారులను సంప్రదించి ఒక్కో కార్మికుల నుండి 200 చొప్పున సేకరించడం జరిగింది. 1,37,800 చొప్పున ఒక్కో కుటుంబానికి శనివారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ నారాయణ సంక్షేమ అధికారి దీప, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఏరియాలో 55శాతం బొగ్గు ఉత్పత్తి

**ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి**

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తెలియజేశారు. 202526 ఆర్థిక సంవత్సరము అక్టోబర్ మాసానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో4.23 టన్నులకు గాను2.33 టన్నులు (55!!) మరియు ఓబీ వెలికితీతలో 52.00 క్యుబిక్ మీటర్లగాను 32.92 క్యూబిక్ మీటర్లతో 63 !! ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెలలో 4.23 నుండి 2.16 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మాసంలో అధిక వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగడం వల్ల అనుకున్న లక్ష్యాలు సాధించలేక పోయామని రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు వారు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వార్షిక లక్ష్యాలు సాధించాలనే లక్ష్యంతో



ముందుకు వెళ్తుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అలాగే ఈ నెలలో నాగపూర్ లో జరిగిన ఇంటర్ కంపెనీ వెయిట్ లిఫ్టింగ్ అండ్ పవర్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ పోటీలలో భూపాలపల్లి ఏరియా కి చెందిన క్రీడాకారులు పలు పతకాలు సాధించారని అలాగే మిస్టర్ కోల్ ఇండియా టైటిల్ ను కేటీకే 6 ఇంక్లైన్ లో కోల్ కట్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి సాధించారని తెలిపారు.

## ముస్లిం కుటుంబానికి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరణ

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూరల్ కొంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్ పాషా గారి కుమార్తె వివాహానికి డ్రెస్సింగ్ టేబుల్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ బహుకరించారు. నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన జరీనా వివాహానికి టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ఆహ్వానం అందించగా, మల్లన్న ఈ కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని రవి పటేల్ నీ ఆదేశించడం జరిగింది. మహమ్మద్ సలీం పాషా గత నాలుగు సంవత్సరాలుగా రవి పటేల్ తో క్రియాశీలకంగా తీన్మార్ మల్లన్న టీం నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ వరకు ఒక బాధ్యతగల కార్యకర్తగా పనిచేస్తున్నందుకు తీన్మార్ మల్లన్న అభినందించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటారని మల్లన్న తెలియజేశారు నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు



# మెడికల్ బోర్డును వెంటనే పునరుద్దించాలి

**భూపాలపల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని భాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో సుష్క వాగ్దానాలు చేసి కార్మికులను మభ్యపెట్టి కోల్ బెల్ట్ ఏరియా లో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఇంతవరకు ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదనీ అన్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ 10, సంవత్సరాల పాలనలో అంతులేని అవినీతికి పాల్పడుతుందని పూర్తిగా కార్మిక హక్కులు కాల రాయబడ్డాయని సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని మెడికల్ బోర్డు పేరట కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించండనీ, ఎలాంటి దోపిడీ లేకుండా గతంలో లాగా మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుని మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేసి కార్మికుల వారసులకు



ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీలు అమలు కాకపోగా గత ఎనిమిది నెలల కాలం నుండి మెడికల్ బోర్డును రద్దుచేసి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాలతో చెలగాట మాడుతున్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలలో సర్కార్ సంఘం ఐ ఎన్ టి యు సి ఎర్రజెండా పోరాట సంఘంగా ఏఐటీయూసీ పోటీపడి కార్మికులకు ఎన్నో వాగ్దానాలు చేశారు ఎన్నికలు జరిగి 20,నెలల కాలం గడుస్తున్నప్పటికీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఆదాయ పన్నును రద్దు చేపిస్తామని కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని ప్రైవేటీకరణను అడ్డుకొని కొత్తగనులు తీసుకొస్తామని విద్య వైద్య సౌకర్యాలను మెరుగుపరుస్తామని అనారోగ్యాలతో మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ ట్రాక్ మేళ్లకు వేతనం కేటగిరి నష్టం జరగకుండా సర్ఫేస్ లో సూటబుల్ జాబ్స్ ఇప్పిస్తామని ఎన్నో వాగ్దానాలతో గెలిచి యాజమాన్యంతో కుమ్మక్కై హామీలను విస్మరించారని గత ఏడు సంవత్సరాల కాలం నుండి పెండింగ్ లో విజిలెన్స్ కేసులు మారుపేరుల సమస్యను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ఇప్పటివరకు కార్మికులకు వాగ్దానం చేసిన సమస్యలను పరిష్కరించకపోవడం లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలం చెందాయని ఆరోపించారు. గత ఏడు నెలల కాలం నుండి మెడికల్ కోసం ఎదురుచూస్తున్న కార్మికులను బేషరాతుగా మెడికల్ బోర్డు అన్ పిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ కార్మికుని అన్ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. పెండింగ్ లో ఉన్న విజిలెన్స్ మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించి వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కాంటాక్ట్ కార్మికులకు హైపావర్ కమిటీ వేతనాల అమలుతో పాటు వారిని పర్మనెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మిక వర్గం ఐకపోరాటాలకు సిద్ధంకావాలని గట్టయ్య కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, జయశంకర్, ఎండి సాజిత్, సలీం, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవం ద్వారానే సమసమాజ స్థాపన

**బయ్యారం,నవంబర్1,ప్రభాతవార్త:**



నూతన ప్రజాస్వామ్యం విప్లవం ద్వారానే సమసమాజం నిర్మితమవుతుందని సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, ఊకే పద్మలు అన్నారు. నవంబర్ 1 నుండి 9వరకు జరిగే అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బయ్యారం మండలకేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య కుమారుడు గడ్డం వైజేశ్వరరావు, కాచనపల్లి స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు, సొసైటి మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద తుడుం వీరభద్రం, తుడుం రామన్న స్మరక స్థూపం వద్ద పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మలు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం గత 50ఏళ్ల నుండి అసమాన త్యాగాలు చేస్తూ పోడు భూములకై పోరాటాలు, అటవీ దోపిడి దౌర్జన్యాలకు పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజల పక్షాన నిలిచారాన్నరు. లక్షలాది మంది ప్రజలకు భూములు పంచిన చరిత్ర న్యూ డెమోక్రసి పార్టీకి ఉందన్నారు. ఈ ప్రాంతంలో దొరన్న, ఎల్లన్న, బాటన్న, కొటన్న, సీతారామారావు, సుసేనా, రామన్న, వెంకటప్పయ్య, నర్సయ్య, కమలక్క, చంద్రన్న, రామన్న, రాంబాబు లాంటి పేద ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రజల హక్కుల కోసం దోపిడిలేని సమాజంకోసం అమరులు చూపిన బాటల్లో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో దొరన్న కుటుంబ సభ్యులు వీరభద్రం, వెంకన్న, రాకేష్; భగవాన్, వీరభద్రం, లింగమల్లు, తిరుమలేష్, యాకుబ్‌పాషా, మంగిలాల్, సోమక్క, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**బయ్యారం,నవంబర్1,ప్రభాతవార్త:**




విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని బయ్యారం ఎస్సై మైబూబి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఫోక్సో చట్టం వలన కలిగే నష్టాలు, ర్యాగింగ్ వలన కలిగే ఇబ్బందులు, బాలికలపై వేదింపుల వలన కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజమణి, పోలీస్ సిబ్బంది, అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరుల ఆశయాలను కొనసాగించాలి

**గార్ల,నవంబర్1,ప్రభాతవార్త:**




వీరుల ఆశయాలు ఎంతో గొప్పవని వాటిని కొనసాగించాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. అమరవీరుల వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని సత్యనారాయణపురం, పినిరెడ్డి గూడెం, పోచారం, పెద్దకిష్టాపురం గ్రామాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేదల ప్రజల విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేమని వారి ఆశయ సాధనలో కంకణ బద్దులై పోరాడాలని అన్నారు. అమరుల త్యాగాలను పునికిపుచ్చుకొని వారి ఆశయ సాధనలో పయనించాలని అప్పుడే వారికి నిజమైన వారుసులుగా ఉంటామన్నారు. మండలపార్టీ నాయకులు వీరభద్రం, గణేష్, రవి, మానియా, భద్రయ్య, మనోహర్, వెంకన్న, వీరన్న, సక్రు, రమణ, యాదగిరి, కొండల్‌రావు, గురువయ్య, వెంకటరసు, వెంకటేశ్వర్లు, భద్రాద్రి, మహేష్, సాయికుమాం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**బయ్యారం,నవంబర్1,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బయ్యారం మండలం నామలపాడు పరిధిలోని రావికుంటకు చెందిన పులిగుజ్జు మహేశ్వరి- రాజు దంపతులకు మంజూరు కాగా వారు త్వరితగతిన ఇంటి నిర్మాణం చేపట్టి శనివారం నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ గృహప్రవేశం చేసిన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు యజమానురాలు మహేశ్వరి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి ఇల్లు మంజూరు చేసినందున సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



సమాజం, కుటుంబలో తలెత్తే వివాదాలను సామాజిక మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదురుగా సకల జనుల కమ్యూనిటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటి సామాజిక మధ్యవర్తులచే నిర్వహించబడే ఈ సెంటర్లో వివిధ సామాజిక వర్గాలకు సంబందించిన వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇక్కడ అన్ని సేవలు ఉచితం అని ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని మాట్లాడుతూ కమ్యూనిటి వివాదాలను పరిష్కరించడంలో శిక్షణ పొందిన వాలంటీర్లు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు, మీడియేటర్లు శంతన్‌రామరాజు, బుచ్చి రామారావు, వెంకటనారాయణ, శ్రీనివాస్, భద్రమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## నవంబర్ 15న లోక్‌అదాలత్

**మహబూబాబాద్ టౌన్,నవంబర్1,ప్రభాతవార్త:**




రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం నవంబర్ 15న జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి తెలిపారు. శనివారం జడ్జి మాట్లాడుతూ సత్వర పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కోర్టు, తొర్రూరు కోర్టులో నిర్వహించబడుతున్న లోక్‌అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న సమసన్యలను తక్షణమే పరిష్కరించుకోవచ్చన్నారు. సివిల్ కేసులు, వివాహ సంబందిత కేసులు, మోటార్ ప్రమాధ క్లెయిమ్‌లు, చెక్‌బౌన్స్ ఇతర రాజీపడదగిన కేసులలో సత్వర న్యాయం కోరువారు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, డిఎస్పి తిరుపతిరావు, పిపి గణేష్ ఆనంద్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలసిన సిపిఎం నాయకులు

**గార్ల,నవంబర్1,ప్రభాతవార్త:**



గార్ల మండల నూతన ఎస్సైగా బి.సాయికుమార్ ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఎస్సైని కలసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

## చిలక బాబు మరణం బాధాకరం

**గార్ల,నవంబర్1,ప్రభాతవార్త:**

గార్ల మండలంలో తలలో నాలుకల అందరితో కలిసమెలసి ఉండే మాజీ ఎంపిపి రూపాబాయి భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేజావత్ చిలకబాబు మరణం బాధాకరం అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టే బోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం చిలకబాబు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో జంపాల వెంకన్న, పోతుల నర్సింహరావు, సింగు రమేష్ తదితరులు ఉన్నారు.



# దోపిడి వ్యవస్థ కూల్చడమే అమరులకు జోహార్లు

నెల్లికుదురు,నవంబర్ 1,ప్రభాత వార్త




తరతరాలుగా పేద సామాన్య మద్దతు ప్రజానికం పై సాగుతున్న దోపిడీ అంతం చేయటమే అమరులకు నిజమైన నివాళి అని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మండల కేంద్రం నెల్లికుదురు, రావిరాల, ఆలేరు, మేచరాజుపల్లి గ్రామాల వద్ద కామ్రేడ్ బట్టు అంజన్న (సురేష్)గుదే గణపతి స్తూపాలపై జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... భారతదేశంలో పేదలపై సాగుతున్న దోపిడీ వివక్షతలకు వ్యతిరేకంగా విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను నవంబర్ 1 నుండి 7 వరకు స్మరించుకుంటామని అన్నారు. ఈ క్రమంలో ప్రజలను వేధిస్తున్న పేదరికం నిరుద్యోగం ఆకలిచావులు వలసలపై పోరాటాలను తీవ్రతరం చేయాలన్నారు. కష్టాలు లేని దోపిడీ లేని నూతన సమాజాన్ని సాధించడానికి నేటి యువత పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. పేదలు వారి సమస్యల పట్ల నేటి పాలకవర్గాలు మోసరు కన్నీరు కారుస్తూ కాలయాపన చేయటం తప్ప నిర్దిష్ట కార్యచరణ లేదని అన్నారు రైతులు కూలీలు కార్మిక వర్గం విద్యార్థులు మహిళలు ఐక్యమై తమపై సాగుతున్న దోపిడికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి మంజంపల్లి వీరన్న,సిపిఐ ఎంఎల్ తొర్రూరు డివిజన్ నాయకులు జక్కుల కేశవులు రవీందర్ లింగస్వామి యాకయ్య మండల నాయకులు ఈర్ల వెంకన్న కావటి రమేష్ తో పాటు కేశవులు రవీందర్ లింగస్వామి వెంకన్న రాజు అనిల్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గీత వృత్తిలో ఉపాధి కల్పించాలి :కేజీకేఎస్

నర్సింహులపేట నవంబర్ 1 ప్రభాత వార్త



కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి ప్రమాదాలు నివారించే విధంగా రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కేజీకేఎస్ మండల అధ్యక్షుడు డోనికెన రామన్న అన్నారు.పడమటిగూడెం గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కల్లుగీత కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలకు గౌడ కులస్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.గీత వృత్తిలో ప్రమాదాన్ని గురైన 710 మందికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 12 కోట్ల 96 లక్షలు ఇవ్వాలని బాధితులు నిరాహార దీక్షలకు పూనుకున్న ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల ప్రధానకార్యదర్శి చిర్రసతీష్, పెద్దగౌడ చిర్రమల్లయ్య,జక్కి మురళి,ఉపేందర్,రవి,యాదగిరి, సుధాకర్,నరేష్,రమేష్,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

నరసింహుల పేట నవంబర్ 1 ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ యాదవ్ గెలుపు కోసం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక ఆధ్వర్యంలో బోరబండ డివిజన్ పరిధిలోని 340 బూతు ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రచార నిర్వహించడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి రెండున్నర కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్నన పొందారన్నారు ఈ కార్యక్రమంలో కురవి మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు శ్రీనివాస్ అనిల్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఎకరాకు రూ.3౦వేలు పరిహారం అందించాలి

**భాజపా ధార్మిక సెల్**

**రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్**

నర్సింహులపేట, నవంబర 1 ప్రభాతవార్త



తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం వెంటనే పరిశీలించాలని అన్నారు.సకాలంలో కొనుగోల్లు ప్రారంభించకపోవడంతో రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చిందని తుఫాను ప్రభావంతో దాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని కొనాలని,నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని అగ్గిమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ. ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసస్తున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్న ఉద్దేశ్యంతో గ్రామానికి చెందిన కంకణాల దామోదర్,పాల జలపతి లు 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు (టీ షర్ట్, ప్యాంట్), ఐ డి కార్డ్స్ 27 వేలు రూపాయల విలువ గల దుస్తుల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులకు సౌకర్యవంతమైన, ప్రొఫెషనల్ దుస్తులను అందించడంద్వారా క్రీడలపై మరింత దృష్టి పెట్టడానికి సహాయపడుతుందన్నారు.విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు క్రీడా దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేయడం పట్ల వారి దాతృత్వాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంకణాల స్వాతి దామోదర్, పాల జలపతి పద్మ, కొక్కు అంజి, గ్రామస్తులు కోలగాని నరేష్,రవి, పందిరి రాజన్న, సట్ట సురేష్,దారవేణి పోచయ్య, ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు ఎల్లయ్య, సత్యనారాయణ, సంతోష్, లక్ష్మీ మ్రపతి, విజయ్ కుమార్, లక్ష్మీ మ్రరాజం, జనుప తిరుపతి పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులు కష్టపడి చదివి గుర్తింపు తెచ్చుకోవాలి

తొర్రూరు,నవంబర్ 01 ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి చదివి గుర్తింపు తెచ్చుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోఫ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ వంగాల గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తొర్రూరు బస్టాండ్ లో షుగర్, బిపి పరీక్షలు నిర్వహించి బస్టాండ్ ఆవరణలో పేద వృద్ధురాలికి చీరను పంపిణీ, గుర్తురు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 6,10 తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్,ఎగ్జామ్ ఫ్యాడ్లు, స్కూల్ బ్యాగులు,హన్మకొండలోని సహృదయ హోల్డేజ్ హోమ్ కు బియ్యం నిత్యవసర సరుకులు, రఘు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్, పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు , పిజెడ్సి సతీశ్ రెడ్డి,క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుకు ఝాన్సీ రెడ్డి ఇంటింట ప్రచారం

తొర్రూరు, నవంబర్ 01 ప్రభాతవార్త.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి రెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పరిధిలోని యూసుఫ్ గూడ డివిజన్ లో నవీన్ యాదవ్ తో స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే శంకర్ తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ఒక మినీ ఇండియాగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని కొనియాడారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు.నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు,విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారన్నారు. ఆయన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. హైదరాబాదు విశ్వ నగరంగా మారాలంటేనవీన్ యాదవ్ ను గెలిపించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,జూబ్లీహిల్స్ వాసులు పాల్గొన్నారు.



## తుఫాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి

***గంగారం, నవంబర్,1, ప్రభాతవార్త***

తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జోగ రాములు డిమాండ్ చేశారు. గంగారం మండలం పందెం గ్రామంలో వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిన్న వరి పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జోగ రాములు మాట్లాడుతూ లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి తుఫాను రైతులను కుదిపేసిందని, పంటలు పెద్ద మొత్తంలో పాడయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న, వరి, పత్తి తదితర పంటలకు ఎకరాకు రూ.35,000 నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యాపార వర్గాలకు,



పెట్టుబడిదారులకు అడగకుండానే రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు రైతుల కన్నీళ్లు చూడలేవా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, యుద్ధప్రాతిపదికన స్పందించి బాధిత రైతులకు తగిన పరిహారం అందించకపోతే పెద్దెత్తున ఉద్యమించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనం రవి, రైతు సంఘం నాయకులు లక్ష్మణరావు, బిక్షం, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

## సంస్మరణ సభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

***కొత్తగూడ నవంబర్ 01 ప్రభాత వార్త***

భూమి భుక్తి విముక్తి పోరులో అమరులైన వారిని స్మరిస్తూ ఈనెల 9 వరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంస్మరణ సభల వాల్ పోస్టర్లను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ మేరకు మండలంలోని గోవిందాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో భూమి భుక్తి విముక్తి కోసం అనేకమంది విప్లవ వీరులు అమరత్వం చెందడం జరిగిందన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు విస్తృతంగా నిర్వహించి నవంబర్ 7న కొత్తగూడ లో జరిగే పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పుల్లన్న, శ్రీశైలం, జక్కుల సమ్మయ్య, చెవ్వ రాజు, బోనగిరి సారయ్య, పిట్టల దేవేందర్, రాస మల్ల శ్రీను, చెవ్వా ఉపేందర్, శ్రీను, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలను నిలిపి వేయాలి

***కొత్తగూడ నవంబర్ 02 ప్రభాత వార్త :***



ప్రభుత్వ రెవెన్యూ భూములలో మరియు ఫారెస్ట్ భూములలో ఇందిరమ్మ ఇల్లులు అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కొత్తగూడ గంగారం మండలంలో ఉన్నటువంటి గ్రామాలలో 1/70 చట్టానికి విరుద్ధంగా భారత రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీలోకి వలస వచ్చినటువంటి నాన్ ట్రైబల్స్ రెవెన్యూ మరియు ఫారెస్ట్ భూములలో ఎలా ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తారు. కొత్తగూడ గంగారం మండలాలలో స్థానికంగా నివసిస్తున్నటువంటి పేద ఆదివాసీలకు అర్హులైన పేద ఆదివాసీలకు ఐటీడీఏ నుండి వచ్చినటువంటి ఇల్లులు ఆదివాసీలకు మాత్రమే ఇవ్వాలి. కానీ ప్రభుత్వం నుండి వచ్చిన ఇందిరమ్మ ఇల్లులు కూడా ప్రభుత్వ పాలకులు 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ కు ఒప్పు చెబుతున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం 1996 ద్వారా షెడ్యూల్ ప్రాంతాలకు ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ కూడా అటు ఎంపీడీవో ఆఫీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు భారత రాజ్యాంగంలో రాయబడినటువంటి చట్టాలను పక్కతోవ పట్టిస్తూ ప్రభుత్వ పాలకులకు తొత్తులుగా పనిచేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ 1/70 చట్టాలని ఉల్లంఘిస్తూ ఐదవ షెడ్యూల్డ్ భూ భాగంలో ఆర్టికల్ 24 4(1) స్వయం పాలనను తెలియజేస్తుందని1/59 దాని సవరణ1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ వలసలు ఆదివాసీలకు నిషేధమని అన్నారు. 1/70 ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ అధికారులు పాలకుల చేతులో పని చేస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు కానీ సంక్షేమ పథకాలు కానీ ఆదివాసీలకు దక్కకుండ పోయి తీరని అన్యాయం ఆదివాసీలకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన భాస్కర్ గౌరవ అధ్యక్షులు ప్నెడకట్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఈక నాగేశ్వరరావు, కార్యదర్శి పెండకట్ల లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి, మండల కమిటీ కోశాధికారి భూపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు

***నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్***

:భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగ ుతున్నాయి. శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్



ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షి స్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

***ప్రభాతవార్త సుబేదారి:***

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం అలంకార్ జంక్షన్లోని టీఎన్జీవోస్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగినది. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటున్నాయని వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ఇంతవరకు హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు ఇవ్వకపోవడం, 1/07/2023 నుండి అమలు చేయాల్సిన నూతన వేతన సవరణ గురించి ప్రభుత్వం కనీసం మాట్లాడకపోవడం ఉద్యోగులలో అసంతృప్తిని రేకెత్తిస్తున్నదని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని చెప్పినప్పటికీ అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులు వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగుల మరియు రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ ఎప్పటికప్పుడు పెండింగ్ లో పెట్టకుండా అందించాలని పేర్కొన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2025 డైరీ మరియు క్యాలెండర్ కు సంబంధించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్ , కేంద్ర సంఘంనేతలు రాము నాయక్, జిల్లా నేతలు రాజమొళి, చీకటి శ్రీనివాస్, సురేష్, రాజ్యలక్ష్మి, కల్పనా, రాజేశ్వర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రాజీవ్, పైడి రాజు, మల్లేశం, సుదర్శన్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, ప్రణయ్, పృథ్వి, రమేశ్, కళ్యాణి, శ్రీలత, రాజమణి, హరినాథ్, అశోక్, మహబూబ్ , వెంకట్రాం రెడ్డి, వెంకన్న, కృష్ణ, శిరీష, రజిత, మాధవి, నాగరాణి, సుధాకర్, నవీన్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.




## పెద్దయెల్లపురం లో పశువైద్య శిబిరం

***గంగారం నవంబర్ 1 ప్రభాతవార్త***



మండలం పెద్ద ఎల్లపురం గ్రామంలో శనివారం పశుసంవర్థక శాఖ అద్వర్యం లో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ కొరకు, పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డా. బి. కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, చికిత్స కంటే నివారణే మేలు కనుక మండలంలోని పాడి రైతులు వారి పశువుల కు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేసుకొని వ్యాధి బారినుండి పశువుల ను కాపాడుకోవాలని సూచించారు. మండల పశు వైద్యాధికారి డా. వి. నరేశ్ గేదెలు మరియు ఆవులకు చూడి పరీక్ష లు చేశారు మరియు ఇతర జీవాల ను పరిశీలించి వాటికి మందుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మరియు సిబ్బంది అనిల్, సమ్మయ్య, సతీష్, రవి పాల్గొన్నారు

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




***కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త***

మోంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రజలను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి కోరారు. కేసముద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలు వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు వేసిన వరి మొక్కజొన్న పత్తి మిర్చి తదితర వాణిజ్య పంటలు, గొర్రెలు మేకలు ఇతర పశువులు ఇండ్లు కూలిపోయిన కుటుంబాలను, మరణించిన కుటుంబాలను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. నాలుగు నెలలు దాటిన యాసంగి ధాన్యానికి బోనస్ ఇవ్వకుండానే ఖరీఫ్ పంటలకు బోనసిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. వెంటనే బోనస్ చెల్లించాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొక్కలు ఖరీదు చేసి గిట్టుబాటు ధర చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వలన గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని కేంద్రం నుంచి గ్రామాలకు రావలసిన నిధులు సుమారు 2,800 కోట్ల రూపాయలు రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తక్షణమే జరపాలని డిమాండ్ చేశారు. నవంబర్ 19న ఇందిరా పార్కు దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి(యు) పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా నాయకులు నూకల ఉపేందర్, కటకం బుచ్చిరామయ్య, బొల్లోజు రామ్మోహనాచారి పాల్గొన్నారు

## రెండు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు

***గూడూరు, నవంబరు 1,ప్రభాతవార్త***

పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించనున్న క్రమంలో మండలంలోని రెండు పాఠశాలలు ఇందు కొరకు ఎంపిక చేశారని ఎంఈఓ రవికుమార్ తెలిపారు. మండలంలోని అయోధ్య పురం, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను నిర్వహించేందుకు ఎంపిక చేశారని తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు గాను ఇన్స్ట్రక్టర్లు, ఆయాలను భర్తీ చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఎం ఆర్ సి కార్యాలయంలో దరఖాస్తులు ఈనెల 7 వరకు అందజేయాలని ఎంఈఓ తెలిపారు.

## 15న స్పెషల్ లోక్ అదాలత్

**- రాజీపడతగ్గ క్రిమినల్‌కేసులు పరిష్కరించుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ**

**జనగామ టౌన్, నవంబరు 1 ప్రభాతవార్త :**




ఈనెల 15న నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్‌లో రాజీపడ తగిన క్రిమినల్ కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తెలిపారు. శనివారం జనగామ జిల్లా పోలీసులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈనెల 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారాల గురించి తెలియచేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్‌లో రాజీపడతగిన కేసులు పరిష్కరించడంలో క్రిమినల్ కేసులలో ఉన్న ఇరుపక్షాలకు అర్థమయ్యే విధంగా చెప్పి రాజీ అయ్యేటట్లుగా చూడాలన్నారు. అలాగే ఈస్పెషల్ లోక్ అదాలత్ క్రిమినల్, సివిల్, ఎన్ఐ యాక్ట్, మ్యాట్రిమోనియం కేసులతోపాటు ఇతర కేసులు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, అడిషనల్ జూనియర్ జడ్జి కె.సందీప, డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏఎస్‌పీ బండారి చేతన్ నితిన్, ఏసీపీ ఎ.నర్సయ్య, ఏసీపీ భీమ్‌శర్మ, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబళ్లు పాల్గొన్నారు.

## అంటు వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నెక్కొండ, నవంబర్ 1, ప్రభాతవవార్త**

మోంథ తుపాన్ కారణంగా ఇటీవలి వర్షాలతో జిల్లాలో అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న నేపథ్యంలో తక్షణ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నెక్కొండ మండలంలోని వెంకటాపురం, రెడ్లవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావుతో కలిసి తనిఖీ చేశారు. అధిక వర్షాలు కారణంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి త్రాగునీటి క్లోరినేషన్, ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు సమయానికి నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్మాన్ మందిరం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యం వహించిన పక్షంలో సిసిఏ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెడ్లవాడ గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ సంచాలకులు దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, కొమురయ్య, బర్ల విరభద్రం నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వల్ల నష్టాలపై శాఖల వారీగా సమీక్ష

**- రైతులకు భరోసా ఇవ్వాలి**

**- క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**- శాఖల వారీగా నివేదికలు సమర్పించాలి**

**- మరమ్మతులకు అంచనాలు రూపొందించాలి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అకాల వర్షాలవల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల జరిగిన నష్టాలమీద శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యల గురించి శనివారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో వివిధ శాఖల అధికారులతో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన నష్టాలను వివిధ శాఖల అధికారులు పక్కాగా అంచనా వేయాలన్నారు. పూర్తిగా తడిసిన ధాన్యంని కూడా కొనుగోలు చేస్తామని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారులు ఆ దిశగా క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయాలన్నారు. రైతులకు భరోసా ఇవ్వాలని, కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలని, కొన్న ధాన్యం మిల్లులకి రవాణా చేసి, మిల్ యాజమాన్యం త్వరగా బస్తాలను దింపుకునేలా అధికారులు పర్యవేక్షణ జరగాలన్నారు. దెబ్బతిన్న పిఆర్, ఆర్ అండ్ బి రోడ్‌లను, కొట్టుకొని పోయిన కల్వర్టులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. నష్టాల అంచనాతోపాటు యాసంగి సాగుకి రైతులకు ఇబ్బందులు కలగకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలన్నారు. చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయని, రవాణా పరంగా రోడ్ కనెక్టివిటీని వెంటనే పునరుద్ధరించాలన్నారు.

**- శాఖల వారీగా నివేదికలు సమర్పించాలి..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

వర్ష ప్రభావంవల్ల జిల్లా లో వాటిల్లిన నష్టాన్ని వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపి త్వరగా నివేదికలను రూపొందించాలన్నారు. పిఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సందర్శన కు వెళ్ళినప్పుడు జరిగిన నష్టాన్ని ఫోటోలతో సహా సబ్మిట్ చేయాలన్నారు. శాశ్వత, తాత్కాలికంగా చేయాలిసిన మరమ్మత్తులకై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి ప్రతీవార్డును సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు. విద్యుత్‌కి సంబందించి పడి పోయిన కరెంట్ పోల్, ట్రాన్స్ఫర్‌లను త్వరగా గుర్తించి మరమ్మత్తులు చేయాలనీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అత్యంత ప్రాధాన్యంగా చేయాలిసిన మరమ్మత్తుల వివరాలను ఈరోజె అందించాలన్నారు. వ్యవసాయ, ఉద్యనవన, పిఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబందించి ఇప్పటివరకు చేసిన అంచనా వివరాలను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, బెన్‌షాలోమ్, ఆర్డీవో లు గోపిరామ్, వెంకన్న, డిఆర్డీఓ పీడీ, వ్యవసాయ, ఉద్యనవన, పిఆర్, ఇరిగేషన్ మార్కెటింగ్, సివిల్ సప్లై తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్

**-వరంగల్ కలెక్టర్ సత్య శారదదేవి**

**నెక్కొండ, నవంబర్ 1, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదదేవి శనివారం పరిశీలించారు. నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ, వెంకటాపురం, పిట్టకాలబోడుతాండ పలు గ్రామాలను సందర్శించారు. కలెక్టర్ రెడ్లవాడ, వెంకటాపూర్ గ్రామాలలో నేలకొరిగిన వరి, బొప్పాయి పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దు, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పంట నష్టాలను పూర్తిగా అంచనా వేసి, నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వెంకటపూర్ గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అదనంగా వర్షాల కారణంగా రవాణా అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భనలో జిల్లా వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు విద్యాబోధనలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని కేజీబివి, జిల్లా, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాశాఖ బలోపేతానికి కృషిచేస్తుందన్నారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాదించేందుకు విద్యార్థి సామర్థ్యాన్ని వెలికి తీయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు. నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ శానిటేషన్ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందించే పౌష్టికాహారంతో పాటు విద్యను వారికి అర్థమయ్యే విధంగా అందించాలన్నారు. శ్యామ్, మామ్ పిల్లల స్థితిగతులను గమనిస్తూ ఉండాలన్నారు. అన్ని వసతిగృహాల్లో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, శానిటేషన్ పక్కాగా అమలు చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహాశీల్దారు రాజేశ్వర్‌రావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

